www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
దినపత్రిక
ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 16   సంచిక : 99   ఆదివారం, ఆగస్టు 23, 2026 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## పెట్టుబడులకు తెలంగాణ రాష్ట్రాన్ని వేదికగా
# ఎంచుకోండి

- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడమే లక్ష్యం
- టెక్నాలజీ నుంచి జీవశాస్త్రాల వరకు..అపార అవకాశాలు
- అభివృద్ధి... జిల్లాలు, పట్టణాలు, గ్రామాలకు విస్తరించాలి
- మంత్రి ఎన్ .ఉత్తమ్ కుమార్ రెడ్డి




**హైదరాబాద్,ఆగస్టు 22 :** తెలంగాణకు రండి... తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి... తెలంగాణలోనే ఆవిష్కరించండి. ప్రపంచానికి అవసరమైన పరిష్కారాలను ఇక్కడే ఊహిద్దాం... ఇక్కడే ఆవిష్కరిద్దాం... ఇక్కడి నుంచే ప్రపంచానికి అందిద్దాం'అంటూ రాష్ట్ర నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రపంచ వ్యాపార, పారిశ్రామిక, సాంకేతిక రంగాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, నవకల్పనకు వెన్నుదన్నుగా నిలిచే యువశక్తి, పెట్టుబడులకు వేగంగా స్పందించే పారదర్శక ప్రభుత్వం ఈ నాలుగు బలమైన స్తంభాలపై తెలంగాణ ప్రపంచంలోనే అత్యంత పోటీతత్వం కలిగిన పెట్టుబడుల గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో శనివారం జరిగిన 'గ్లోబల్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్-2026'లో ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యోపన్యాసం చేశారు. ÷లంగాణ అభివృద్ధి ప్రస్థానం కేవలం గణాంకాల్లో కనిపించే ఆర్థిక వృద్ధి మాత్రమే కాదని, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం, యువతకు ఉపాధి కల్పించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, మిగతా2లో...



# సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

కాంగ్రెస్‌కు నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోం
హెచ్చరించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,ఆగస్టు 22 :**మంత్రి కొండా సురేఖ కూతురు సుస్మిత సీఎం రేవంత్‌రెడ్డిపై ఇటీవల చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ హై కమాండ్ సీరియస్‌గా తీసుకుంది. ఈ క్రమంలోనే సుస్మిత వ్యాఖ్యల వీడియోను కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ పరిశీలించింది. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుంటే చూస్తూ ఊరుకోమని

మిగతా2లో...



## తెలంగాణలో విద్యా,పరిశోధనలకు
# కేంబ్రిడ్జ్ సహకారం

- యూనివర్సిటీ ప్రతినిధులతో సిఎం రేవంత్ చర్చలు
- హైదరాబాద్‌లో విద్యావ్యవస్థ పటిష్టతకు అంగీకారం

**హైదరాబాద్,ఆగస్టు 22 :** తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలు, స్టార్టప్ రంగాలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రైజింగ్ ప్రతినిధులు కేంబ్రిడ్జ్ యూనివర్సిటీకి చెందిన విద్యావేత్తలు, ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై విస్తృతంగా మిగతా2లో...

## దానం నాగేందర్
# అనర్హత పిటిషన్

- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు




## ఇందిరమ్మ ఇళ్ల పేరుతో
# ఓట్లు అడగం

- అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు
- హైదరాబాద్ తరహాలో హౌజింగ్ టవర్స్ నిర్మాణం
- నిజామాబాద్ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నిజామాబాద్,ఆగస్టు 22 :** నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి.. ఆ పేరుతో ఓట్లు అడిగే ప్రసక్తే లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. నిజామాబాద్‌లో పర్యటించిన మంత్రి.. నగరంలో హౌసింగ్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. పాముల బస్తీలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. గృహ ప్రవేశం చేసిన మహిళలకు నూతన వస్త్రాలు అందించి శుభాకాంక్షలు చెప్పారు. నిర్మాణ దశలో ఉన్న

మిగతా2లో...


# నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

- ప్రజలను ఇబ్బంది పెట్టే అధికారం ఎక్కడిది
- ఉప్పల్ బాధితులతో హరీష్ రావు




# గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతుస్తుల భవనం

- ఇద్దరు మృతి..మరొకరికి తీవ్ర గాయాలు




# పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన భట్టి

- ఆధునికత సాంకేతికతపై ప్రదర్శన



**హైదరాబాద్, 22 :** నగరంలోని నెక్లెస్ రోడ్‌లో పీపుల్స్ ప్లాజా లో పవర్ ఎగ్జిబిషన్-2026 ఘనంగా ప్రారంభమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. మూడు రోజుల పాటు కొనసాగనున్న

మిగతా2లో...

# 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

- ట్రంప్ సర్కార్ నిర్ణయాన్ని కొట్టివేసిన న్యాయస్థానం



**వాషింగ్టన్,ఆగస్టు 22 :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌నకు స్థానిక కోర్టులో షాక్ తగిలింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, రష్యా సహా మొత్తం 75 దేశాల పౌరులకు తమ దేశ ఇమిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను

మిగతా2లో...

## 22ఏ నిషేధిత భూముల పేరిట
# పెద్దఎత్తున అక్రమాలు

భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ
కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్



హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# పెట్టుబడులకు తెలంగాణా రాష్ట్రాన్ని వేదికగా ఎంచుకోండి

(మొదటి పేజీ తరువాయి)

భవిష్యత్ తరాలకు సుస్థిరమైన అభివృద్ధి పునాదులు నిర్మించడం తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. 2025-26లో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి సుమారు రూ.17.82 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. జాతీయ స్థాయిలో నామమాత్రపు వృద్ధి రేటు 8 శాతంగా ఉండగా, తెలంగాణ 10.7 శాతం వృద్ధి నమోదు చేయడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలోని అంతర్గత శక్తికి, విస్తరిస్తున్న అవకాశాలకు నిదర్శనమన్నారు. ఈ వృద్ధిని మరింత వేగవంతం చేస్తూ తెలంగాణను దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తుల్లో ఒకటిగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రూపొందించిన 'తెలంగాణ రైజింగ్?2047' దార్శనిక ప్రణాళిక రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశానిర్దేశర చేస్తోందని ఉత్తమ్ పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దాలన్న మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఇది కేవలం భారీ ఆర్థిక లక్ష్యం మాత్రమే కాదని, సంపద సృష్టితోపాటు ఆ సంపద ఫలాలు సమాజంలోని అన్ని వర్గాలకు చేరేలా సమ్మిళిత అభివృద్ధిని సాధించాలన్న సంకల్పమని వివరించారు. ఈ లక్ష్యసాధన కోసం రాష్ట్రాన్ని పరస్పరం అనుసంధానమైన మూడు ఆర్థిక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే వ్యూహాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిపారు. టెక్నాలజీ, అత్యున్నత విలువ కలిగిన పరిశ్రమలు, సేవారంగాలకు కేంద్రంగా పట్టణ ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దే nvF,నగర పరిసర ప్రాంతాల్లో తయారీ, లాజిస్టిక్స్, మౌలిక సదుపాయాలను విస్తరించే ఖజఖీఇ, వ్యవసాయం, ఆహార శుద్ధి, గ్రామీణ పారిశ్రామిక రంగాలకు కొత్త జీవం పోసే ఈ మూడు ప్రాంతాలు తెలంగాణ సమగ్ర ఆర్థిక పురోగతికి పరస్పర పూరక శక్తులుగా నిలుస్తాయని వివరించారు. అభివృద్ధి హైదరాబాద్ చుట్టూ గీసుకున్న సరిహద్దుల్లో ఆగిపో కూడదు. అది ప్రతి జిల్లాకు చేరాలి...

ప్రతి పట్టణాన్ని తాకాలి... ప్రతి గ్రామంలో కనిపించాలి... ప్రతి తెలంగాణ కుటుంబం జీవితంలో మార్పుగా ప్రతి ఫలించాలి' అని ఉత్తమ్ స్పష్టం చేశారు.

ఆర్థికాభివృద్ధికి నిజమైన అర్థం రావాలంటే అవకాశాలు కొద్ది ప్రాంతా లకు, కొద్ది వర్గాలకు పరిమితం కాకుండా రాష్ట్రం నలు మూలలా విస్తరించాలన్నారు. హైదరాబాద్ ఇప్పటికే సమాచార సాంకేతికత, కృత్రిమ మేధ, ఔషధ తయారీ, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబి లిటీ సెంటర్లకు అంతర్జాతీయ కేంద్రంగా తనదైన ముద్ర వేసిందని మంత్రి పేర్కొన్నారు.
ఈ బలమైన పునాదిపై సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు, సైబర్ సెక్యూరిటీ, ఏరోస్పేస్, రక్షణ రంగం, ఎలక్ట్రిక్ మొబిలి టీ, స్వచ్ఛ ఇంధనం, అధునాతన తయారీ రంగాల్లో అపారమైన పెట్టుబడి అవకాశాలు ఆవిష్కృతమవుతున్నాయని చెప్పారు.

# సుష్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

హెచ్చరించారు. కొండా సుస్మిత లైన్ దాటి ఆరోపణలు చేశారని అన్నారు. అనిరుధ్, కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి హద్దు మీరలేదని చెప్పారు. పార్టీ లైన్ ఎవరు దాటినా చర్యలు తప్పవని మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు. కొండా సురేఖ విషయంలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి పేర్కొన్నారు. కొండా సురేఖ వివరణ చదివామని తెలిపారు. కొండా సుస్మిత మాటల వీడియోలను చూశామని చెప్పారు. ముఖ్యమంత్రిపై సుస్మిత అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. మంత్రి సురేఖ వివరణపై మరోసారి సమావేశం కావాలని భావించామన్నారు. క్రమశిక్షణ కమిటీకి మరి కొందరు ఎమ్మెల్యేలు మరిన్ని వివరాలు ఇస్తామన్నారని చెప్పారు. అలాగే, చిన్నారెడ్డి వివరణ లేఖ చదివామని మల్లు రవి అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యల వీడియోలు చూశామని తెలిపారు. చిన్నారెడ్డి విషయంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డితో మాట్లాడతామని అన్నారు. చిన్నారెడ్డి వ్యాఖ్యలకు, మేఘా రెడ్డి ఫిర్యాదుకు చాలా అంతరం ఉందని చెప్పారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడిన అంశాలు తనకు తెలుసని.. కానీ ఒక ప్రాసెస్ ప్రకారం విచారణ ఉంటుందని మల్లురవి తెలిపారు. ఆయా వ్యక్తులపై తమకు ఎలాంటి అభిప్రాయం ఉండదని చెప్పారు. పార్టీనే తమ మొదటి ప్రాధాన్యం అని స్పష్టం చేశారు. ఆదిలాబాద్ ఇన్‌చార్జ్ కంది శ్రీనివాస్ వివరణ లేఖ తమకు అందిందని మల్లురవి తెలిపారు. తన వ్యాఖ్యలపై కంది శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారని అన్నారు. ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షుడిని ఫోన్‌లో సంప్రదించే ప్రయత్నం చేశామని చెప్పారు. కంది శ్రీనివాస్ రెడ్డి అంశాన్ని సైతం మరోసారి కూర్చొని మాట్లాడతామని మల్లురవి పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఓట్లు అడగం

(మొదటి పేజీ తరువాయి)

ఇళ్ల పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ విడతల వారీగా ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. కొత్త టెక్నాలజీతో ఇందిరమ్మ మోడల్ టవర్స్ నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పట్టణాలలో హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణం చేపడతామని అన్నారు. పైలట్ ప్రాజెక్ట్ గా నిజామాబాద్ కార్పోరేషన్ పరిధిలో శ్రీకారం చుట్టామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు 230 రూపాయలకే సిమెంట్ బస్తాఇవ్వడానికి కంపెనీలు ముందుకు వచ్చాయని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు మంతంరి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం జరిగింది. పట్టణంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్దిదారులకు మంజూరు అంజేయడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ, మరియు గృహనిర్మాణ అంశాల మీద అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్ లో గంగస్థాన్ ఫేజ్ 2 భవనానికి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలోని వివిధ మండలాలకు మంజూరైన నూతన తహసీల్దార్ కార్యాలయాల భవనాలతో పాటు నిజామాబాద్ రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మరియు గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 6 అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు భూమి పూజ చేయడం జరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలో సంవత్సరానికి 2 లక్షల చొప్పున ఇండ్లు కట్టి ఉంటే పదేండ్లలో 20లక్షల ఇండ్లు పూర్తి అయ్యేవి. కేవలం 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసింది. 30వేల ఇండ్లను మొండిగోడలతో అసంపూర్తిగా వదిలేసేసింది. నిజామాబాద్ టౌన్ లో కూడ సుమారు 400 ఇండ్లను అసంపూర్తిగా వదిలేస్తే, ప్రజాప్రభుత్వం వచ్చాక వాటికి నిధులు కేటాయించి నివాసయోగ్యానికి అనుకూలంగా ఉండేలా యుద్ధ ప్రతిపాదికన పనులు పూర్తి చేసి, డ్రా పద్దతిలో అర్హులైన పేదలకు ఇండ్లను కేటాయించడం జరిగింది. అదేవిధంగా మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ. 3 కోట్ల 72 లక్షల 65 వేల చెక్కు అందజేశాము. రాబోయే 20 రోజుల్లో నిజామాబాద్ టౌన్ లో పైలట్ ప్రాజెక్ట్ కింద హైదరాబాద్ తరహా ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణాలు శ్రీకారం చుట్టబోతున్నాం. సొంత జాగలేని అర్హులైన నిరుపేదలకు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని అన్నారు. ఇక సిమెంట్ బస్తా ధర 330 వరకు ఉంది. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి అది భారంగా కాకుడదు అనే ఆలోచనతో ప్రజాప్రభుత్వం సిమెంట్ పరిశ్రమల యాజమాన్యంతో మాట్లాడి, ఒప్పించి 230 రూపాయలకే సిమెంట్ బస్తా అందించేలా ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు.

# 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్దఎత్తున అక్రమాలు

**హైదరాబాద్,ఆగస్టు 22:** రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరిట పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. భూభారతి పోర్టల్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి దండుకోగా.. కాంగ్రెస్ హయాంలో అది లక్షలాది ఎకరాలకు చేరిందని విమర్శించారు. హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాత్రికి రాత్రే ప్రైవేటు భూములను 22ఏ జాబితాలో పెట్టి ప్రభుత్వం వేధిస్తోంది. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న భూములను నిషేధిత జాబితాలో ఎలా చేరుస్తారు? ప్రజల వ్యతిరేకతను తప్పించుకోవడం కోసం సీఎం ఇంటిని నిషేధిత జాబితాలో చేర్చారా?
ధరణి స్థానంలో వచ్చిన భూభారతి నవ్వులపాలైంది. బీఆర్ఎస్ 10శాతం కమిషన్ తీసుకుంటే.. కాంగ్రెస్ 30 శాతం తీసుకుంటోంది. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములను అమ్మాలని చూస్తున్నారు. ప్రైవేటు భూముల్లో 50శాతం కమిషన్ అడుగుతున్నారు. ప్రభుత్వ భూముల్ని ఎందుకు అమ్ముతున్నారో సమాధా నం చెప్పాలి. రియల్ ఎస్టేట్ కంపెనీలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారు. భాజపా అధికారంలోకి వచ్చాక ఈ భూములపై మళ్లీ పరిశీలన చేస్తాం. ఎమ్మె ల్యేకు ఇష్టంలేకపోతే ఆ భూమి 22ఏలోకి వెళ్లిపోతుంది.
ఈ భూముల విషయంలో భాజపా లీగల్ సెల్ ప్రజలకు సహాయం అందిస్తోంది. ప్రాముఖ్యతను బట్టి ముఖ్యమంత్రికి విదేశీ పర్యటనలకు అనుమతులు ఇస్తారు. విదేశీ పర్యటనలపై కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ఇప్పుడూ ఉన్నాయని కిషన్ రెడ్డి అన్నారు.

# పవర్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రదర్శనలో విద్యుత్ రంగంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతికతల ను ప్రదర్శిస్తున్నారు. విద్యుత్ ఉత్పత్తి, పంపిణీ, వినియోగంలో చోటుచేసుకుంటున్న సాంకేతిక మార్పులను ప్రజలకు పరిచయం చేయడం ఈ ఎగ్జిబిషన్ ప్రధాన ఉద్దేశంగా ఉంది. ఎగ్జిబిషన్‌లో విద్యుత్ భద్రతా చర్యలు, పునరుత్పాదక ఇంధన వనరులకు సంబంధించిన ప్రత్యేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.

స్మార్ట్ మీటరింగ్, ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ఛార్జింగ్ వ్యవస్థలు వంటి నూతన సాంకేతికతలపై సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నారు.

విద్యుత్ రంగంలో వస్తున్న మార్పులు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలను ప్రజలు ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు.

# హెజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో పేలుడు

## - ఇద్దరు కార్మికుల మృతి..క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలింపు

**యాదాద్రి,ఆగస్టు 22 :** యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. భూదాన్ పోచంపల్లి మండలం దోతిగూడెం శివారులోని హెజో లేబొరేటరీస్ కెమికల్ కంపెనీలో రియాక్టర్ భారీ శబ్దంతో పేలింది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ ప్రమా దంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా.. మరో పది మందికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం హైదరా బాద్‌కు తరలించారు.

కంపెనీలోని సి-బ్లాక్‌లో నైట్ షిఫ్ట్‌లో 18 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. రియాక్టర్ వద్ద పనులు జరుగుతుండగా ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. క్షణాల్లో మంటలు వ్యాపించడంతో కార్మికులు భయంతో పరుగులు తీశారు. పేలుడు ధాటికి పెద్దవూర మండలానికి చెందిన చిన్న నాగిరెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన నాగన్న బోయిన నరేష్‌కుమార్ మృతి చెందారు. రియాక్టర్ సమీపంలో పనిచేస్తున్న మరో పది మంది కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రియాక్టర్ పేలిన శబ్దం భారీగా వినిపించడంతో పరిసర గ్రామాల ప్రజలు ఉలిక్కిపడ్డారు. ఏం జరిగిందో తెలియక కొందరు ఇళ్ల నుంచి బయటకు వచ్చి రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం గురించి తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో కంపెనీ వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న వెంటనే చౌటుప్పల్ రూరల్ సీఐ సతీష్‌రెడ్డి, ఎస్సై జగన్ పోలీసు సిబ్బందితో ఘటనాస్థలికి చేరుకున్నారు. చౌటుప్పల్, హయత్‌నగర్ నుంచి ్ ÷ర్ ఇంజిన్లు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. హెజో లేబొరేటరీస్‌లో వరుసగా ప్రమాదాలు చోటుచేసుకోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
గత జూలై 16న రసాయన వాయువులు పీల్చడంతో అనంతపురం జిల్లా సింగనమల మండలం ఉలికల్లు గ్రామానికి చెందిన ఆలుమూరు కృష్ణారెడ్డి (42) అనే కార్మికుడు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఆ ఘటన జరిగి నెల రోజులు కూడా పూర్తికాకముందే తాజాగా రియాక్టర్ పేలడంతో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదం తర్వాత కంపెనీ పరిసరాల్లో దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. కంపెనీ ఆవరణలో మురుగునీరు చేరి ఉండటంతో పరిసర ప్రాంతాల్లో దుర్గంధం వ్యాపిస్తోందని ఆరోపిస్తున్నారు. ఈ దుర్వాసన కారణంగా కొందరికి తలతిరగడం, వాంతులు వంటి ఇబ్బందులు ఎదురైనట్లు చెబుతున్నారు.

# 75 దేశాలకు వీసాల నిలిపివేత నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

నిలిపివేయాలని ఈ ఏడాది జనవరిలో ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని న్యాయస్థానం కొట్టేసింది. ఈ ప్రకటన ఫెడరల్ వలస చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా ఉందని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి జీనెట్ వెల్లడించారు. వలస వీసాల విషయంలో కాన్సులర్ అధికారుల జోక్యంపై విదేశాంగ కార్యదర్శికి ఉన్న అధికారాన్ని ఆ చట్టం తొలగించిందన్నారు. వారి వీసాలను నిలిపివేసే అధికారం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. 75 దేశాల వ్యక్తులు అమెరికా ప్రజల నుంచి ఆమోదయోగ్యం కానంత అధికంగా సంక్షేమ ఫలాలు పొందుతున్నారు! అందుకే వారికి ఇమ్మిగ్రెంట్ వీసా ప్రాసెసింగ్‌ను నిలిపివేయాలని నిర్ణయించాం. కొత్త వలసదారులు అమెరికన్ల సంపదను సంగ్రహించకుండా రక్షణ కల్పించేంతవరకూ, వారు మాకు భారంగా మారరని నిర్ధారణ అయ్యేంతవరకూ ఈ నిలిపివేత అమల్లో ఉంటుంది. ట్రంప్ సర్కారు ఎప్పుడూ అమెరికా ప్రయోజనాలకే ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది' అని ఆ దేశ విదేశాంగ శాఖ అప్పట్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

# గచ్చిబౌలిలో కుప్పకూలిన ఏడంతుస్తుల భవనం

## - ఇద్దరు మృతి..మరొకరికి తీవ్ర గామాలు

**హైదరాబాద్,ఆగస్టు 22 :** గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం కుప్ప కూలింది. ఈ ఘటనలో ఇద్దరు మృతిచెందగా.. రమణారెడ్డి అనే మరో వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డాడు. గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే, నాలాను ఆనుకుని 50 గజాల్లో అక్రమంగా ఈ భవనాన్ని నిర్మించారు.

ఈ నిర్మాణం కూలిన పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడ్డాయి. భయంతో పక్కనే ఉన్న హాస్టల్లోకి విద్యార్థులు పరుగులు తీశారు. ఈ సంఘటన స్థలానికి హైడ్రా, డీఆర్ఎఫ్ టీమ్స్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. సీఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఈ భవనం నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. గతంలో ఈ నిర్మాణానికి సీఎంసీ టౌన్ ఎలానింగ్ అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిం దే. క్షేత్రస్థాయిలో టౌన్ ఎలానింగ్ అధికారులకు ముడుపులిచ్చి ఈ భవనాన్ని యజమాని నిర్మిస్తున్నట్లు సమాచారం. క్రమంగా బిల్డింగ్ నిర్మాణాన్ని ఖాజా అనే వ్యక్తి చేపట్టాడు. అంజయ్య నగర్‌లో అత్యంత ప్రమాదకర స్థాయిలో భవనాల నిర్మిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఖాజా నిర్మిస్తున్న అక్రమ భవనంపై పలుమార్లు పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు ఫిర్యాదు చేశారు. అయిన హైడ్రా, సీఎంసీ సిబ్బంది పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం ఇదే అంజయ్య నగర్‌లో ఐదు అంతస్తుల భవనం పక్కకు ఒరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తెలంగాణలో విద్యా,పరిశోధనలకు కేంబ్రిడ్జ్ సహకారం

(మొదటి పేజీ తరువాయి)

చర్చించారు. ముఖ్యంగా విద్య, పరిశోధన రంగాల్లో పరస్పర సహకారం, అంతర్జాతీయ స్థాయి విద్యా కార్యక్రమాలను హైదరాబాద్‌లో నిర్వహించడం, సంయుక్త పరిశోధనలకు అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తెలంగాణ ప్రభుత్వ లక్ష్యాలను ప్రతినిధులు కేంబ్రిడ్జ్ బృందం దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లో విద్యా కార్యక్రమాలు నిర్వహించేందుకు కేంబ్రిడ్జ్ ఆసక్తి చూపినట్లు తెలుస్తోంది. తెలంగాణలో ఉన్న మానవ వనరులు, సాంకేతిక సామర్థ్యాలు, పరిశ్రమలు, స్టార్టప్ పర్యావరణ వ్యవస్థపై కూడా సమావేశంలో వివరించారు. అదేవిధంగా సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, ఇంక్యుబేషన్ కార్యక్రమాలు, స్టార్టప్‌ల అభివృద్ధి, యువ పారిశ్రామికవేత్తలకు మార్గదర్శకత్వం, అంతర్జాతీయ స్థాయి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ఇరుపక్షాలు చర్చించాయి. తెలంగాణ యువతలో ఉన్న ప్రతిభను ప్రపంచస్థాయి వేదికలకు తీసుకెళ్లేందుకు కేంబ్రిడ్జ్ సహకారం అందించడంపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలో విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు ఉన్న అవకాశాలపై కేంబ్రిడ్జ్ విద్యావేత్తలు సానుకూల అభిప్రాయం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, భాగస్వామ్యాన్ని ఆచరణలోకి తీసుకురావాలని ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ విద్యా, పరిశోధన, స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేయడంతో పాటు తెలంగాణ యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

# నిషేధిత జాబితా పేరుతో వేధింపులు

**హైదరాబాద్,ఆగస్టు 22 :** నిషేధిత జాబితా పేరుతో ప్రజల భూములను కబ్జా చేసే హక్కు ఎవరు ఇచ్చారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. ఇది 30శాతం కమిషన్ సర్కార్ అని ప్రజలే అంటున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన వందలాది మంది 22ం బాధితులు వచ్చి తమ ఆవేదన చెబుతుంటే గుండె కలిచివేసిందని అన్నారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో 30 ఏళ్లుగా ఎలాంటి వివాదాలు లేకుండా సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్న ఇళ్లను రాత్రికి రాత్రే కాంగ్రెస్ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద 22ఎ నిషేధిత జాబితాలో చేర్చడం అత్యంత దుర్మార్గమని హరీశ్‌రావు మండిపడ్డారు. కష్టాల్లో ఉన్నప్పుడు ఇల్లు అమ్ముకుందామని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే.. ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందన్న విషయం తెలియడంతో కాలనీ వాసులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని అన్నారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఇళ్లను అడ్డుపెట్టుకుని ప్రజలపై ఒత్తిడి తెచ్చి 30 శాతం కమిషన్లు దండుకునేందుకే ఇలాంటి కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని రాష్ట్ర వ్యాప్తంగా కోడై కూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న ప్రజలకు ఇప్పుడు 22ం భయం చూపిస్తూ, బినామీలతో సెటిల్మెంట్లు చేసుకునే దందాకు తెరలేపారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. దీనికి మీ సమాధానం ఏంటని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. బోడుప్పల్ కాలనీ వాసులు సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బాధితులందరూ అధైర్యపడవద్దు. ఈ వసూళ్ల సర్కార్ మెడలు వంచైనా సరే మీ ఆస్తులను కాపాడే బాధ్యతను బీఆర్ఎస్ పార్టీ తీసుకుంటుందని స్పష్టం చేశారు. మాటలు పక్కనబెట్టి, తక్షణమే ఆయా కాలనీలను 22ం నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే బాధితుల పక్షాన బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# దానం నాగేందర్ అనర్హత పిటిషన్

## - తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్,ఆగస్టు 22 :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. సెప్టెంబర్ 16వ తేదీన తుది తీర్పు ఇవ్వనున్నట్లు జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ ధర్మాసనం శనివారం వెల్లడించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను కొట్టివేస్తూ స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టులో బీఆర్ఎస్ నాయకులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ విచారణలో భాగంగా, దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరి, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ కూడా చేశారని బీఆర్ఎస్ తరపు న్యాయవాదులు కె.వివేక్ రెడ్డి, గండ్ర మోహన్ రావు కోర్టుకు వివరించారు. పార్టీ మారినట్టు అన్ని ఆధారాలు ఉన్నా స్పీకర్ అనర్హత పిటిషన్ కొట్టివేశాడని వెల్లడించారు. తాను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నారని ఫిరాయింపు ఎమ్మెల్యేల తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ఇరు వర్గాల వాదనలు విని తుది తీర్పును రిజర్వ్ చేస్తూ, సెప్టెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది.

# చిట్యాల మండల కేంద్రంలో ఆర్ బి న్యూస్ రిపోర్టర్ పుల్ల రవీందర్ పైన జరిగిన దాడిని ఖండిస్తున్నాం

చిట్యాల ప్రతినిధి ఆగస్ట్ 22 (పీపుల్స్ న్యూస్)

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతకుంట రామయ్యపల్లి గ్రామానికి చెందిన అబ్బెంగుల రాజయ్య మరియు బొజ్జం వేణుకు మధ్య ఏర్పడిన వ్యవసాయ భూమి తగాదా విషయంలో జరిగిన ఈ ఘటన వ్యక్తి గత దాడిగా పరిగణిస్తున్నాం పుల్ల రవీందర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్నా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వెళ్లి బాధిత రవీందర్ ని పరామర్శించి దాడికి పాల్పడ్డ వ్యక్తులకు కఠినంగా శిక్ష పడేలా చూస్తా అని పోలీస్ అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి గాయపడ్డ రవీందర్ కి చెప్పడం జరిగింది వెంటనే పోలీస్ అధికారులు దర్యాప్తు చేసి దాడి చేసిన నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ చెయ్యడం జరిగింది.కొంత మంది బి ఆర్ ఎస్ బీజేపీ టీడీపీ పార్టీ నాయకులు రాజకీయ పబ్బం గడుపుకోవడానికి భూపాలపల్లి ఎమ్మెల్యే మీద లేనిపోని అసత్యపు ఆరోపణలు చేస్తూ మాట్లాడం సిగ్గుచేటు దాడికి ఎమ్మెల్యే కి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గండ్ర సత్యనారాయణ రావు పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తూ నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమ పథకాల కోసం అనేక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే చూసి ఓర్వలేక పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు నియోజకవర్గంలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేస్తున్నారు ప్రభుత్వంలో ఎం ఎల్ ఎ గండ్ర వెంకట రమణ రెడ్డి చిట్యాల జడ్పీటీసీ గా గొర్రె సాగర్ నక్సల్స్ పేర వాల్ పోస్టర్ వేసిన ఘటన లో ఇద్దరి జర్నలిస్ట్ లపై పెట్టిన అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసింది మీరు కదా ఇప్పటికీ కేసు కొనసాగుతూనే ఉంది అందులో ఒకరిగా పుల్ల రవీందర్ కూడా ఉన్నారు అది అక్రమ లేక సక్రమ కేసా మీరే చెప్పాలి దాడులు హత్యలు కేసులు పెట్టించిన వారే మళ్ళీ ధర్నాలు చెయ్యడం ప్రజలు గమనిస్తున్నారు ..ఘటనలో లేనటువంటి వ్యక్తిని వారి స్వార్థ రాజకీయ లబ్ధికోసం ముఖిరాల మధువంశీ కృష్ణ పై ఆరోపణలు పేరును ప్రస్తావిస్తున్నారు అబ్బెంగుల రాజయ్య కి పుల్ల రవీందర్ కి జరిగిన దానికి మధు వంశీ కృష్ణ కి ఎలాంటి సంబంధం లేదు ఒకవేళ దాడికి పాల్పడ్డ వ్యక్తులుగా నిరూపణ జరిగితే పోలీసు అధికారులు చట్టం తన పని తాను చేసుకుంటు వెళ్ళిపోతుంది అని అన్నారు. టీడీపీ పార్టీకి చెందిన ముఖిరాల జనార్ధన్ రావు గతంలో నువ్వు పోలీస్ ల పేర ధరల పట్టిక వాల్ పోస్టర్ వేసింది నిజం కాదా అధికారులను బ్లాక్ మెయిల్ చెయ్యడంలో నువ్వే మొదటి స్థానంలో ఉన్నావు జర్నలిస్టులు అంటే మాకు గౌరవమే





ఎన్నడూలేని విదంగా జర్నలిస్టు పై జరిగిన దాడిని పోలీసులు లోతుగా పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నారు.ఇలాంటి సంఘటనలు దాడులు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం నాయకురాలు పింగళి జ్యోతి చిలుకల రాయకోమురు చిట్యాల టౌన్ అధ్యక్షులు గంగాధర రవీందర్ సర్పంచ్ లు కొడారి అశోక్ పర్లపెల్లి రవి మటికే సుజాత రవీందర్ వికలాంగుల మండల అధ్యక్షుడు పిట్టల సాంబయ్య,మాజీ ఎంపిటీసీ కట్కూరి పద్మ నరేందర్ సీనియర్ నాయకులు రంపిస రవీందర్ జూకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెగూరి సమ్మిరెడ్డి వార్డు సభ్యులు శనిగరపు మొగిలి అన్నం నరేందర్, నాయకులు దొంతి రాంరెడ్డి పర్లపెల్లి కుమార్ దబ్బెట రవి అరెపెల్లి నరసింహ రాములు క్యాతం మార్కండేయ గోపగాని కొమరయ్య బుర్ర మల్లేష్ కో మైసయ్య తుమ్మ రమేష్ గంపల మధుకర్ కాశెట్టి బిక్షపతి తాళ్ళ శంకర్ యూత్ నాయకులు అల్లం రాజు ఏకు కిషన్ సర్వ శరత్ గుండా దినేష్ అసంపెల్లి సదానందం దూడపాక సురేష్ జంగా శ్రీధర్ లటికే రాజు బుర్ర రాజకుమార్ బండారి నరేష్ చెన్నమల్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ ఎస్సైకు ఘన సన్మానం.



(వెంకటాపూర్) ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 22 (పీపుల్స్ న్యూస్)

జాతీయ ఉమెన్ రైట్స్ కౌన్సిల్, ఎన్జీవో--ఎన్‌హెచ్ఆర్సీ ఎన్జీవో వ్యవస్థాపక అధ్యక్షులు ఐలినేని శ్రీనివాసరావు సూచన మేరకు శనివారం వెంకటాపూర్ ఎస్సైను ఘనంగా సన్మానించారు.

ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగపురి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ మండల అధ్యక్షుడు రహమతుల్లా ఖాన్, ఉపాధ్యక్షుడు మామిడి నటరాజ్ ఎస్సైను శాలువాతో సత్కరించారు. అనంతరం నాగపురి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మండలంలో నిషేధిత గంజాయి, గుడుంబా, ఇతర మత్తు పదార్థాల నియంత్రణతో పాటు యువత ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎస్సైతో చర్చించినట్లు తెలిపారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై సేవలను వారు అభినందించారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని మహిళను గంటలోనే కుటుంబానికి చేర్చిన అత్తాపూర్ పోలీసులు

**స్పందన టీమ్ చొరవతో మహిళకు భద్రత.. కుటుంబ సభ్యులకు సురక్షితంగా అప్పగింత**




హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)

మతిస్థిమితం సరిగా లేని ఓ మహిళ ఇళ్లలోకి ప్రవేశిస్తోందన్న సమాచారంపై స్పందించిన అత్తాపూర్ పోలీసులు ఆమెను సురక్షితంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.శనివారం ఉదయం సుమారు 11:50 గంటలకు శివరాంపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో ఓ మహిళ ఇళ్లలోకి చొర బడుతోందని స్పందన టీమ్‌కు సమాచారం అందింది. వెంటనే స్పందన టీమ్ సిబ్బంది అక్కడికి చేరుకుని మహిళను సురక్షితంగా అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అత్తాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎ. సీతయ్య ఆదేశాల మేరకు హెచ్‌సీ-7374 కె. కృష్ణ మహిళ వివరాలు, చిరునామాను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు.పోలీసులు చేపట్టిన వివరాల సేకరణలో ఆమె రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్, అత్తాపూర్, హైదర్‌గూడకు చెందిన జానార్ధన్ భార్య చంద్రకళ (45)లిగా గుర్తించారు.

**గంట వ్యవధిలోనే కుటుంబ ఆచూకీ**

పోలీసులు కేవలం గంట వ్యవధిలోనే మహిళ కుటుంబ వివరాలు, చిరునామాను గుర్తించడం విశేషం. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఆమె కుమారుడు బి. సాయి కిరణ్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.అనంతరం పోలీసు అధికారుల సమక్షంలో చంద్రకళను ఆమె కుమారుడికి సురక్షితంగా అప్పగించారు.సమయస్ఫూర్తితో స్పందించి మహిళను క్షేమంగా కుటుంబ సభ్యుల వద్దకు చేర్చిన స్పందన టీమ్, పోలీసు సిబ్బందిని ఎస్‌హెచ్ఓ ఎ. సీతయ్య అభినందించారు.ప్రజలకు ఆపదలో అండగా నిలుస్తూ.. ఆపన్నులను సురక్షితంగా వారి కుటుంబాలకు చేర్చడంలో అత్తాపూర్ పోలీసులు చూపిన చొరవకు స్థానికులు అభినందనలు తెలిపారు.

# విలువలతో కూడిన విద్య అందించినప్పుడే విద్యాసంస్థలకు ఆదరణ

- విద్యార్థులు, తల్లిదండ్రుల మన్ననలు పొందేలా ఇంజనీరింగ్ కళాశాలలు పనిచేయాలి
- బాలానగర్ డివిజన్ పరిధిలో హిందూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం

బాలానగర్ ఆగస్టు 23 ( పీపుల్స్ న్యూస్)

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ పరిధిలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, నైతికతను అందించినప్పుడే విద్యాసంస్థలు విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మన్ననలు పొందగలవని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్‌లో హిందూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశా లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారికి అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులను కళాశాలలో ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం




కాకుండా, భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడేలా తమ ప్రతిభను, నైపుణ్యాలను పెంపొందించు కోవాలని సూచించారు. నూతనంగా ప్రారంభమైన ఈ విద్యాసంస్థ అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు.

**-- విద్యార్థుల ఆదరణ పొందుతున్న హిందూ విద్యాసంస్థలు....**

కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ, హిందూ విద్యాసంస్థలు ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు ఒకే నిబద్ధతతో విద్యారంగంలో సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, క్రమశిక్షణ, విలువలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లే ఈ విద్యాసంస్థలకు విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి మంచి ఆదరణ లభిస్తోందని అన్నారు.హైదరాబాద్ నగర నడిబొడ్డున ప్రారంభమైన ఈ నూతన ఇంజ నీరింగ్ కళాశాల భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందించే ప్రముఖ విద్యాసంస్థగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ అందించడం ద్వారా ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకునేలా కళాశాల యాజమాన్యం కృషి చేయాలని వక్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రతినిధి శ్యామ్ సుందర్ గౌడ్, ప్రెస్టీజ్ సభ్యులు కంజర్ల చంద్రకళా యాదవ్, హెచ్.ఎన్. త్రిపాఠి, డి. చంద్రశేఖర్ గుప్తా, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు.

# అంబర్‌పేట్‌లో పోలీసుల వారాంత పరేడ్

**- సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫాం టర్నౌట్, విధి నిర్వహణపై డీసీపీ సమీక్ష**

మల్కాజ్‌గిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)

మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అంబర్‌పేట్ కార్ హెడ్‌క్వార్టర్స్‌లో శనివారం నాడు వారాంత పరేడ్ నిర్వహించారు.ఈ వారాంత పరేడ్‌ను మల్కాజ్‌గిరి కమిషనరేట్ ట్రాఫిక్-2 డీసీపీ సమీక్షించారు. పరేడ్‌లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫాం టర్నౌట్, పరేడ్ డ్రిల్, విధి నిర్వహణలో అప్రమత్తత, శారీరక దారుఢ్యం తదితర అంశాలను డీసీపీ పరిశీలించారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించేందుకు సిబ్బంది మధ్య సమన్వయం, క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణ, సమన్వయం, శారీరక సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు సమర్థవంతమైన విధి నిర్వహణకు మరింతగా సిద్ధం చేయడమే వారాంత పరేడ్ ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.పరేడ్ ద్వారా సిబ్బందిలో విధి పట్ల బాధ్యత, క్రమశిక్షణ, సమష్టి భావన మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.



# బాధిత కుటుంబానికి రూ.30 వేల ఆర్థిక సాయం


రామగుండం ఎన్టీపీసీ,ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)

రాజీవ్ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కుటుంబానికి శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో రూ.30 వేల ఆర్థిక సహాయం అందించారు. ఎన్టీపీసీ నుంచి ట్రస్ట్ సభ్యులు కరీంనగర్‌లోని రేణి ఆస్పత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న పినకాశి సతీష్ కుటుంబాన్ని పరామర్శించి, రూ.30 వేల చెక్కును అందజేశారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కంకటి రవి గౌడ్ మాట్లాడుతూ ప్రమాద ఘటన తమను తీవ్రంగా కలిచివేసిందన్నారు. తల్లి, కుమారుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దాతృత్వ హృదయం కలిగిన వారు స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. చిన్న సహాయం కూడా రెండు ప్రాణాలను కాపాడేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఇటీవల రాజీవ్ రహదారిపై పినకాశి సతీష్ తన భార్య స్వప్న (26), కుమారుడు విక్కీ (6)తో కలిసి బైక్‌పై వెళుండగా వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో స్వప్న కుడికాలు తీవ్రంగా నుజ్జునుజ్జు కావడంతో వైద్యులు కాలును తొలగించారు. పక్కటెముకలు విరిగి ఊపిరితిత్తులకు గాయాలయ్యాయి. కుమారుడు విక్కీ కుడికాలు, కుడిచేయి



తీవ్రంగా గాయపడ్డాయి. ప్రస్తుతం కరీంనగర్‌లోని రేణి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.చికిత్సకు సుమారు రూ.15 లక్షల వరకు ఖర్చువుతుందని వైద్యులు తెలిపినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. సతీష్ లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న నిరుపేద కుటుంబం కావడంతో దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. సహాయం చేయదలచిన వారు గ్రాష్ట్రశీఅవూవ: 9502691082కు ఆర్థిక సహాయం పంపవచ్చని తెలిపారు.కార్యక్రమంలో పైడ సాయి, జూల




విజయ్, భూక్యా రవి నాయక్, కాంతల రామచంద్రారెడ్డి, సురారపు బాలకృష్ణ పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కాలేజీల బలోపేతానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

- ప్రభుత్వ జూనియర్ కాలేజీల పరిరక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలి
- యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్



**మేడ్చల్--మల్కాజిగిరి : ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్ )** రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీలను బలోపేతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా యూఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో 430కి పైగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నప్పటికీ, అనేక కాలేజీల్లో కనీస మౌలిక వసతులు కూడా అందుబాటులో లేవని అన్నారు. అధ్యాపకుల కొరత, ల్యాబ్ సౌకర్యాల లేమి, తాగునీరు, మరుగుదొడ్ల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్, కార్పొరేట్ కాలేజీలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీలను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చంద్రకాంత్ అన్నారు. ప్రతి ప్రభుత్వ జూనియర్ కాలేజీకి రూ.50 లక్షల చొప్పున ప్రత్యేక నిధులు కేటాయించి, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజీల సమస్యలను పర్యవేక్షించేందుకు, వాటి పరిరక్షణకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కాలేజీల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వ జూనియర్ కాలేజీల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని చంద్రకాంత్ హెచ్చరించారు.

# రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సేవలు చిరస్మరణీయం


- జయంతి సందర్భంగా బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు



**బాలానగర్ ఆగస్టు 23 ( పీపుల్స్ న్యూస్)** సమాజ అభ్యున్నతికి, విద్యా వికాసానికి, మహిళా సాధికారతకు విశేష కృషి చేసిన రాజా బహదూర్ వెంకట రామారెడ్డి సేవలు చిరస్మరణీయమని బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు కొనియాడారు. ఆయన జయంతిని పురస్కరించుకుని బాలానగర్‌లోని రెడ్డి సంఘం కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, సంఘం సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి తన జీవితాన్ని ప్రజాసేవకు, సమాజ అభివృద్ధికి అంకితం చేశారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యకు ప్రాధాన్యతనిస్తూ యువతలో చైతన్యం తీసుకురావడం, మహిళల విద్యాభివృద్ధి మరియు సాధికారతకు కృషి చేయడం వంటి రంగాల్లో ఆయన చేసిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, విద్యా విస్తరణకు ఆయన చేసిన కృషి కారణంగానే రాజా బహదూర్ వెంకట రామారెడ్డి పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వీరేందర్ రెడ్డి, కోశాధికారి ఇ. మహేందర్ రెడ్డితో పాటు రమేష్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, దామోదర్ రెడ్డి, నర్రా దేవేందర్ రెడ్డి, ఓ. వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జలంధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మహిళా నాయకురాళ్లు సులోచన రెడ్డి, ఉదయ్ రాణి తదితరులు పాల్గొని రాజా బహదూర్ వెంకట రామారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజా బహదూర్ వెంకట రామారెడ్డి ఆశయాలు, సేవా స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల కోసం కృత్రిమ మేధస్సు శిక్షణకు శ్రీకారం

- బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 'ఏఐ ఫర్ టీచర్స్'కు నాంది
- తొలి విడతలో ఇప్పటికే 1,500 మందికి పైగా ఉపాధ్యాయుల నమోదు
- సీనియర్ జర్నలిస్ట్ పొన్నాల గౌరీశంకర్



**బాలానగర్ ఆగస్టు 23 ( పీపుల్స్ న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మరో ముందడుగు వేసింది. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ సహకారంతో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని డిజిటల్ విద్యా అకాడమీ ద్వారా 'ఉపాధ్యాయుల కోసం కృత్రిమ మేధస్సు' అనే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఈ కార్యక్రమం తొలి విడతకు ఇప్పటికే 1,500 మందికి పైగా ఉపాధ్యాయులు నమోదు చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఆన్‌లైన్ వేదికగా నిర్వహించ నున్న ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ కమిషనర్, సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్, ఐఏఎస్ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. బోధనలో కృత్రిమ మేధస్సు వినియోగంపై శిక్షణ ఉపాధ్యాయులకు కృత్రిమ మేధస్సు, ఉత్పాదక కృత్రిమ మేధస్సుపై ప్రాథమిక అవగాహనతో పాటు ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. తరగతి బోధనను మరింత సులభతరం చేయడం, పాఠ్య ప్రణాళికలను రూపొందించడం, బోధనా సామగ్రిని తయారు చేయడం, విద్యా విషయాలను సృజనాత్మకంగా రూపొందించడం, విద్యార్థుల ప్రతిభను అంచనా వేయడం, వారి అభ్యసనకు అవసరమైన సహాయాన్ని అందించడం వంటి అంశాల్లో కృత్రిమ మేధస్సును సమర్థవంతంగా వినియోగించుకునేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. అదేవిధంగా కృత్రిమ మేధస్సును నైతికంగా, బాధ్యతాయుతంగా, మానవీయ విలువలకు అనుగుణంగా వినియోగించే విధానాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. 'ఉపాధ్యాయులను భర్తీ చేయదు.. బోధనను మరింత ప్రభావవంతం చేస్తుంది' డిజిటల్ విద్యా అకాడమీ ద్వారా కృత్రిమ మేధస్సుపై అవగాహన కలిగిన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించగల ఉపాధ్యాయ సమాజాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యారంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ, ఆధునిక బోధనా విధానాలను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడనుంది. "కృత్రిమ మేధస్సు ఉపాధ్యాయులను భర్తీ చేయదు.. కృత్రిమ మేధస్సును సమర్థంగా వినియోగించే ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగలరు" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. తొలి విడతకే 1,500 మందికి పైగా ఉపాధ్యాయులు నమోదు చేసుకోవడం ద్వారా తెలంగాణలో విద్యారంగం ఆధునిక సాంకేతికత వైపు వేగంగా అడుగులు వేస్తోందని గౌరీశంకర్ స్పష్టం చేశారు

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మరో ముందడుగు వేసింది. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ సహకారంతో విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని డిజిటల్ విద్యా అకాడమీ ద్వారా 'ఉపాధ్యాయుల కోసం కృత్రిమ మేధస్సు' అనే ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఈ కార్యక్రమం తొలి విడతకు ఇప్పటికే 1,500 మందికి పైగా ఉపాధ్యాయులు నమోదు చేసుకోవడం విశేషం. ఈ సందర్భంగా ఆన్‌లైన్ వేదికగా నిర్వహించ నున్న ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ కమిషనర్, సంచాలకులు డాక్టర్ నవీన్ నికోలస్, ఐఏఎస్ గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. బోధనలో కృత్రిమ మేధస్సు వినియోగంపై శిక్షణ ఉపాధ్యాయులకు కృత్రిమ మేధస్సు, ఉత్పాదక కృత్రిమ మేధస్సుపై ప్రాథమిక అవగాహనతో పాటు ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. తరగతి బోధనను మరింత సులభతరం చేయడం, పాఠ్య ప్రణాళికలను రూపొందించడం, బోధనా సామగ్రిని తయారు చేయడం, విద్యా విషయాలను సృజనాత్మకం గా రూపొందించడం, విద్యార్థుల ప్రతిభను అంచనా వేయడం, వారి అభ్యసనకు అవసరమైన సహాయాన్ని అందించడం వంటి అంశాల్లో కృత్రిమ మేధస్సును సమర్థవంతంగా వినియోగించుకునేలా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నారు. అదేవిధంగా కృత్రిమ మేధస్సును నైతికంగా, బాధ్యతాయుతంగా, మానవీయ విలువలకు అనుగుణంగా వినియోగించే విధానాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు. 'ఉపాధ్యాయులను భర్తీ చేయదు.. బోధనను మరింత ప్రభావవంతం చేస్తుంది' డిజిటల్ విద్యా అకాడమీ ద్వారా కృత్రిమ మేధస్సుపై అవగాహన కలిగిన, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించగల ఉపాధ్యాయ సమాజాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్యారంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ, ఆధునిక బోధనా విధానాలను బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడనుంది. "కృత్రిమ మేధస్సు ఉపాధ్యాయులను భర్తీ చేయదు.. కృత్రిమ మేధస్సును సమర్థంగా వినియోగించే ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యసనంలో విప్లవాత్మక మార్పులు తీసుకురాగలరు" అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. తొలి విడతకే 1,500 మందికి పైగా ఉపాధ్యాయులు నమోదు చేసుకోవడం ద్వారా తెలంగాణలో విద్యారంగం ఆధునిక సాంకేతికత వైపు వేగంగా అడుగులు వేస్తోందని గౌరీశంకర్ స్పష్టం చేశారు

# సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

- ఆకుల సతీష్ అండ్ టీమ్ డిమాండ్



**కుత్బుల్లాపూర్: ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)** సుభాష్ నగర్ స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆకుల సతీష్ ఆధ్వర్యంలోని బృందం డిమాండ్ చేసింది. బ్రిడ్జి నిర్మాణ పనుల పురోగతిని బృందం సందర్శించి పరిశీలించింది.గత ఎనిమిది నెలలుగా పనులు నత్తనడకన సాగుతుండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బృందం ఆవేదన వ్యక్తం చేసింది. కుత్బుల్లాపూర్ గ్రామం, అయోధ్యనగర్ చౌరస్తా నుంచి సుచిత్ర వరకు ప్రతిరోజూ భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండటంతో వాహనదారులు, స్థానిక ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు.ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రంగా ఉంటోందని పేర్కొన్నారు. స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన పరిష్కారం లభించే అవకాశం ఉందని ఆకుల సతీష్ అండ్ టీమ్ అభిప్రాయపడింది.

**ప్లానింగ్ మార్పులతోనే జాప్యమా?**

బ్రిడ్జి ప్లానింగ్‌లో పలుమార్లు మార్పులు చేయడం వల్లే నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారని బృందం పేర్కొంది. అభివృద్ధి పనుల్లో రాజకీయ కారణాలతో జాప్యం జరిగితే చివరికి నష్టపోయేది సామాన్య ప్రజలేనని అన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలను దృష్టిలో ఉంచుకుని జోనల్ కమిషనర్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి స్టీల్ బ్రిడ్జి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు."రాజకీయాలకు అతీతంగా ప్రజల సౌకర్యమే లక్ష్యంగా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి" అని ఆకుల సతీష్ అండ్ టీమ్ కోరింది.ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, కంది శ్రీరాములు, హనుమాన్ జీ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి సీపీ సుమతి ప్రత్యేక దృష్టి

- రిసెప్షన్ వద్ద నేరుగా ప్రజల సమస్యలు విన్న మల్కాజిగిరి సీపీ










**మల్కాజిగిరి కమిషనరేట్: క్రైమ్ బ్యూరో ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)** తమ సమస్యలను విన్నవించుకునేందుకు మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారులను పోలీస్ కమిషనర్ సుమతి నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు.కమిషనరేట్ కార్యాలయ రిసెప్షన్ వద్దకు వచ్చిన ప్రజలతో సీపీ సుమతి స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను సావధానంగా విన్నారు. ఫిర్యాదుదారులు తెలిపిన అంశాలను సంబంధిత అధికారులతో పరిశీలించి, చట్టపరంగా, న్యాయబద్ధంగా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వారికి భరోసా కల్పించారు.ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా పరిశీలించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామని, ఫిర్యాదుదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీపీ సుమతి సూచించారు.ప్రజల సమస్యలను నేరుగా విని, వారికి భరోసా కల్పించిన సీపీ సుమతి తీరుపై ఫిర్యాదుదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో 20 డార్క్ స్టోర్లపై టీజీ-సేఫ్ దాడులు - నిబంధనలు ఉల్లంఘించిన స్టోర్లకు నోటీసులు



**హైదరాబాద్:** ప్రముఖ క్విక్ కామర్స్ సంస్థల డార్క్?స్టోర్లకు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు గట్టి షాక్ ఇచ్చారు. నగరంలో నాణ్యతా ప్రమాణాలు గాలికి వదిలేసి, వినియోగదారుల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న డార్క్ స్టోర్లపై టీజీ–సేఫ్? అధికారులు దాడులు చేశారు. టీజీ సేఫ్ కమిషనర్ ఇచ్చిన ఆదేశాలతో నగరంలో ఒకేసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి భారీగా ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.అధికారుల తనిఖీల్లో విస్తుపోయే విషయాలు : డార్క్ స్టోర్లలో కనీస పరిశుభ్రత ప్రమాణాలు పాటించడం లేదని అధికారులు గుర్తించారు. దుమ్ము, ధూళితో పాటు పరిశుభ్రత లేని వాతావరణంలో సరుకులను నిల్వ ఉంచుతున్నారని అధికారులు తనీఖీలల్లో వెల్లడైంది. గడువు ముగిసిన ఆహార పదార్థాలు, ప్యాకేజ్డ్ ఫుడ్స్‌ను అలాగే స్టోర్లలో ఉంచి వినియోగదారులకు పంపుతున్నట్లు అధికారులు ఆధారాలతో సహా పట్టుకున్నారు. నిల్వ ఉంచే ఉష్ణోగ్రతలు పాటించకపోవడం, పాడైపోయే వస్తువులను సరైన పద్ధతిలో నిర్వహించకపోవడం వంటి తీవ్ర అలసత్వాన్ని అధికారులు గుర్తించారు.

# సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌కు డీజీపీ సి.వి. ఆనంద్ అభినందనలు

**-- ప్రజా భద్రతలో పోలీసులకు పబ్లిక్**
**--ప్రైవేట్ భాగస్వామ్యం కీలకం**



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**
ప్రజలకు మరింత చేరువ కావాలంటే పోలీసు వ్యవస్థకు ప్రజలు, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ అన్నారు. ఈ ఆలోచనతో 2006 ఆగస్టు 23న సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఏర్పాటైన నాటి నుంచి సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ పబ్లిక్--ప్రైవేట్ భాగస్వామ్యంతో ప్రజా భద్రతకు సంబంధించి అనేక వినూత్న కార్యక్రమాలను చేపడుతూ పోలీసులకు కీలక భాగస్వామిగా నిలిచిందని డీజీపీ పేర్కొన్నారు.

**మహిళలు, విద్యార్థుల భద్రతకు వినూత్న కార్యక్రమాలు**
మహిళల భద్రత కోసం 'షీ షటిల్స్', విద్యార్థుల భవిష్యత్తు, విద్యాభివృద్ధి కోసం 'చైతన్య' వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రజలకు చేరువైందని సి.వి. ఆనంద్ తెలిపారు.తాను సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌గా పనిచేసిన సమయంలో సెక్యూరిటీ కౌన్సిల్ కొంతవరకు నిర్వీర్యమైన పరిస్థితుల్లో ఉండేదని గుర్తుచేశారు. దానికి తిరిగి జీవం పోసి, ప్రజా భద్రతలో మరింత సమర్థవంతమైన భాగస్వామిగా తీర్చిదిద్దాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ క్రమంలో పబ్లిక్, ప్రైవేట్ రంగాలకు చెందిన ప్రతినిధులతో విస్తృతంగా చర్చలు జరిపి అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని చెప్పారు. ప్రజల భద్రత, సంక్షేమం కోసం పోలీసులతో కలిసి నిరంతరం పనిచేసేలా సెక్యూరిటీ కౌన్సిల్‌ను బలోపేతం చేసినట్లు వివరించారు.

**ప్రజా భద్రతలో కీలక భాగస్వామి**
ప్రస్తుతం సైబరాబాద్‌లో సెక్యూరిటీ కౌన్సిల్ సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజా భద్రతలో పోలీసుల పాత్రను మరింత విస్తరించడంలో కీలక భాగస్వామిగా నిలవడం సంతోషకరమని డీజీపీ సి.వి. ఆనంద్ అన్నారు.సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కౌన్సిల్ సభ్యులకు, భాగస్వామ్య సంస్థలకు, గతంలో కౌన్సిల్‌తో కలిసి పనిచేసిన ప్రతి ఒక్కరికీ డీజీపీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ మరింత సమర్థవంతంగా పనిచేస్తూ, మరిన్ని వినూత్న కార్యక్రమాలను చేపట్టి ప్రజా భద్రతకు విశేష సేవలు అందించాలని డీజీపీ సి.వి. ఆనంద్ ఆకాంక్షించారు.

# చందానగర్ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ వల

**- రూ.75 వేల లంచం తీసుకుంటూ ఎస్ఐ, కానిస్టేబుల్ పట్టుబాటు**



**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**
చందానగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్, కానిస్టేబుల్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు చిక్కారు. అధికారిక విధుల్లో అనుకూలంగా వ్యవహరించేందుకు లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తున్న సమయంలో ఏసీబీ అధికారులు వారిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.
ఏసీబీ విడుదల చేసిన ప్రెస్ నోట్ ప్రకారం.. చందానగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ బండెల బాల్‌రాజ్ (ఆూ-1), కానిస్టేబుల్ బి. రాఘవేంద్ర (గ్రజ-7491) (ఆూ-2)పై లంచం ఆరోపణలు నమోదయ్యాయి. చందానగర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైమ్ నంబర్ 696/2026 కేసు దర్యాప్తు, చార్జిషీట్ దాఖలు విషయంలో అధికారికంగా అనుకూలంగా వ్యవహరించేందుకు ఎస్ఐ బాల్‌రాజ్ ఫిర్యాదుదారుడిని రూ.75,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తెలిపింది.
ఏసీబీ అధికారులు నిర్వహించిన ట్రాప్‌లో రూ.75,000 లంచం మొత్తం ఎస్ఐ కార్యాలయంలోని టేబుల్ డ్రాయర్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందే ఎస్ఐ బాల్‌రాజ్ రూ.20,000 నగదుగా స్వీకరించగా, కానిస్టేబుల్ రాఘవేంద్ర రూ.10,000ను యూపీఐ ద్వారా స్వీకరించినట్లు ఏసీబీ వెల్లడించింది.ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించాల్సిన అధికారులు అక్రమ ప్రయోజనం పొందేందుకు విధులను సక్రమంగా నిర్వర్తించకుండా వ్యవహరించారని ఏసీబీ పేర్కొంది. ఇద్దరినీ అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని ఎస్పీఈ ఉ ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపింది. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.లంచం డిమాండ్ చేస్తే ఏసీబీకి ఫిర్యాదు చేయండిఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ తెలిపింది.

# సైబరాబాద్‌లో షీ టీమ్స్ విస్తృత చర్యలు

**● 109 డెకాయ్ ఆపరేషన్లు.. 18 మంది రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత**
**● 4,974 మందికి అవగాహన కల్పించిన పోలీసులు**








మహిళలు, చిన్నారుల భద్రతకు సైబరాబాద్ పోలీసులు చేపడుతున్న చర్యల్లో భాగంగా షీ టీమ్స్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU) విస్తృతంగా పనిచేస్తున్నాయి. పబ్లిక్ ప్రదేశాల్లో అసభ్యకర చర్యలకు పాల్పడుతున్న వారిపై షీ టీమ్స్ 109 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించి 18 మందిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నాయి. వారిపై 17 పెట్టీ కేసులు నమోదు చేసి కౌన్సెలింగ్ నిర్వహించారు.వివిధ మార్గాల ద్వారా మహిళల నుంచి అందిన 25 ఫిర్యాదులను కూడా షీ టీమ్స్ స్వీకరించాయి. వీటిలో 3 పెట్టీ కేసులు నమోదు చేయగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు.గాను రెండు PITA కేసుల్లో ఇద్దరు బాధితులను రక్షించి, నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుంది. అలాగే జీజీ యాక్ట్ కేసులో ఇద్దరు బాలురను రక్షించి, ఇద్దరు నిందితులను పట్టుకున్నారు. కుటుంబ వివాదాల పరిష్కారంలో భాగంగా ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటర్లు, జజుబెజ కేంద్రాల ద్వారా ప్రయత్నాలు చేసి భార్యాభర్తల మధ్య వివాదాల్లో ఉన్న 32 కుటుంబాలను తిరిగి ఒక్కటిగా చేర్చారు.ఏసీపీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారుల భద్రతకు సైబరాబాద్ పోలీసులు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి వేధింపులు, బెదిరింపులు లేదా అసురక్షిత పరిస్థితులు ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ మోసాలు, సోషల్ మీడియా వేధింపులు, స్టాకింగ్, ఈవ్‌టీజింగ్ వంటి ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.అవగాహన కార్యక్రమాల్లో భాగంగా AHTU, షీ టీమ్స్ సైబరాబాద్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కార్యక్రమాలు నిర్వహించి సుమారు 4,974 మందికి అవగాహన కల్పించాయి. మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాలల హక్కులు, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ బుల్లీయింగ్, సైబర్ మోసాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.మహిళల కోసం 181, చిన్నారుల కోసం 1098, అత్యవసర పోలీస్ సహాయం కోసం 100/112, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం 1930ను సంప్రదించాలని అధికారులు సూచించారు.ఇదిలా ఉండగా, సైబరాబాద్ పోలీసులు నాజూజ సహకారంతో ఆగస్టు 20న గౌలిదొడ్డిలోని ది శ్రీరామ్ అకాడమీలో క్లబ్ ఫార్మేషన్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత భద్రత, సైబర్ భద్రత, పౌర బాధ్యత, సామాజిక బాధ్యతపై అవగాహన కల్పించారు.నాజూజ డైరెక్టర్ రష్మి, షీ టీమ్స్ ఎస్ఐ వెంకటేష్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించగా, ముఖ్య అతిథి డాక్టర్ వనితా దట్ల నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, సామాజిక బాధ్యతపై విద్యార్థులను ప్రేరేపించారు.యువత డిజిటల్ భద్రతతో పాటు సమాజ సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవలో చురుకైన పాత్ర పోషించాలని ఏసీపీ కృష్ణ ప్రసాద్ సూచించారు.

# ఏడంతస్తుల భవనం కూలి ఇద్దరు మృతి - అలాంటి నిర్మాణాలన్నీ కూల్చేస్తామన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్




**హైదరాబాద్** నగరంలోని గచ్చిబౌలి అంజయ్యనగర్?లో నిర్మాణంలో ఉన్న ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలింది. ఆ భవనంలో ప్లంబింగ్ పనులు చేస్తున్న ఇద్దరు శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద సమాచారం అందుకున్న ఫైర్, డీఆర్?ఎఫ్? సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు శిథిలాల కింద నుంచి రెండు మృతదేహాలను వెలికి తీశారు. నాలా పక్కనే 50 గజాల స్థలంలో నిర్మాణం చేపట్టిన ఈ బిల్డింగ్ ఒక్కసారిగా కుప్పకూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఈ ప్రమాదంలో మృతులను ఉమేశ్? కారె, మోపత్?గా పోలీసులు గుర్తించారు. మధ్యప్రదేశ్?కు చెందిన వీరు టైల్స్? పనులు చేస్తూ కొండాపూర్?లో నివాసం ఉంటున్నట్లుగా గుర్తించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీతోపాటు సీఎంసీ, హైడ్రా కమిషనర్లు సృజన, రంగనాథ్ ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు ఆరా తీశారు. కూలిపోయిన భవన యజమానిపై పోలీసులు కేసు నమోదు చేశారు.కొద్ది రోజుల్లో ఈ భవనాలన్నీ కూల్చేస్తాం : ఘటనాస్థలాన్ని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 50 గజాల్లో ఏడంతస్తులు కట్టారని, దానిపైన పెంట్?హౌస్? కూడా వేస్తున్నారన్నారు. భవనం కూలి ఇద్దరు చనిపోయారని వివరించారు. అంజయ్యనగర్‌లో ఇలాంటి భవనాలు చాలా ఉన్నాయన్నారు. ఇక్కడి భవనాల్లో చాలావాటికి సెట్‌బ్యాక్‌లు లేవని రంగనాథ్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలను కూల్చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఇక్కడి భవఎలు హాస్టల్స్ కోసం వాడుతున్నారన్నారు. బిల్డర్ సాజిద్ కట్టే భవనాలన్నీ ఇలాగే ఉన్నాయని స్థానికులు చెప్తున్నారన్నారు. కొద్ది రోజుల్లో ఈ భవనాలన్నీ కూల్చేస్తామని తెలిపారు. ఈ భవనాలన్నీ ఖాళీ చేయాలని యజమానులకు సూచిస్తున్నామని చెప్పారు. నాలాను ఆక్రమించి భవనాలను ఇష్టానుసారంగా కట్టారని రంగనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంజయ్యనగర్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామన్నారు.ఘటనా స్థలాన్ని పరిశీలించిన సీఎంసీ కమిషనర్ సృజన : భవనం కూలి ఆ శిథిలాలు పక్కనే ఉన్న మరో అపార్ట్?మెంట్?పై పడటంతో ఇద్దరు వృద్ధులు గాయపడ్డారు. అపార్ట్?మెంట్ గోడలు సైతం ధ్వంసమయ్యాయి. పక్కనే ఉన్న ఓ హాస్టల్? విద్యార్థులు భయంతో కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. మరోవైపు ఘటనా స్థలాన్ని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, సీఎంసీ కమిషనర్ సృజన పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంకా శిథిలాల కింద ఎవరైనా చిక్కుకొని ఉన్నారేమోనన్న అనుమానంతో ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ సాయంత్రం సమయంలో ఈ ప్రమాదం జరిగి ఉంటే ప్రాణనష్టం అధికంగా ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఎన్డీఆర్?ఎఫ్, ఫైర్?, పోలీసులు భవన శిథిలాలను తొలగిస్తున్నారు.



# పేదలపై ప్రభుత్వ ప్రతాపమా?

**హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఉన్నా దుకాణాల కూల్చివేత: రూప్ సింగ్**



**హైదరాబాద్ : ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**
దుర్గం చెరువు వద్ద పేదల జీవనాధారమైన దుకాణాలను ధ్వంసం చేయడం అన్యాయమని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకుడు రూప్ సింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి దుర్గం చెరువు సమీపంలోని సర్వే నంబర్ 83లో కూల్చివేసిన దుకాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రూప్ సింగ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పేదలు అక్కడ దుకాణాలు ఏర్పాటు చేసుకుని వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని తెలిపారు. పేదల జీవనోపాధికి సంబంధించిన దుకాణాలను తొలగించవద్దని హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఇచ్చినప్పటికీ, అధికారులు రాత్రికి రాత్రే దుకాణాలను తొలగించడం బాధాకరమన్నారు."హైకోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఉన్నప్పటికీ కూల్చివేతలు చేపట్టడం కోర్టు ఆదేశాలను ధిక్కరించడమే" అని రూప్ సింగ్ ఆరోపించారు. పేదల దుకాణాలు కూల్చివేసిన స్థలాన్ని ఒక పెద్ద కంపెనీకి అప్పగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు.ప్రజాపాలన తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం పేదల జీవనోపాధిని దెబ్బతీయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పేదల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, హైకోర్టు ఆదేశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో బాధిత పేదలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రూప్ సింగ్ హెచ్చరించారు.

## జమ్ములమ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు



**నర్వ ఆగస్టు 22**

మండల పరిధిలోని పాతర్చెడ్ గ్రామం లో చెరువు కట్ట పై వెలసిన జమలమ్మ దేవాలయంలో ఉన్న జములమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని అగంతకులు ధ్వంసం చేయడం పట్ల స్థానిక ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరుతున్నారు గ్రామంలో అత్యంత ఆరాధ దైవంగా పూజిస్తున్న జమ్ములమ్మ దేవాలయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం పట్లహిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

## బీసీల పట్ల వివక్షత చూపుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

**- బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**వలిగొండ ఆగస్టు 22**

బీసీల పట్ల వివక్షత చూపుతూ బీసీ కులగనున ఆశాస్త్రీయంగా, అస్పష్టతగా కుల గణన చేసి చేతులు దులుపుకున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి అధ్యక్షతన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 90 శాతం జనాభా ఉన్న బీసీ జాతికి దక్కాల్సిన వాటా దక్కకుండా ప్రధానమంత్రి మోదీ బీసీలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలు, సెప్టెంబర్ 20న దేశవ్యాప్తంగా ఉన్న బీసీ ప్రతినిధులను రాష్ట్రానికి ఆహ్వానించి ప్లీనరీ నిర్వహించి నవంబర్ లో లక్ష మందితో పార్లమెంటు ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు నాన చర్ల రమేష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వరికుప్పల మధు,బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు నరేష్ ప్రజాపతి,గూడూరు భాస్కర్ అనంతుల సాయి,పబ్బు స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



**తుర్కపల్లి,ఆగస్టు 22**

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో సుధాకర్ రెడ్డి ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్షాల వైపు ఆకర్షితులై విద్యార్థి యువజన సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేశారని అన్నారు. కమ్యూనిస్టులు ఈ దేశంలో ఏకం కావాలని అవసరం ఉందని చెప్పినట ంవంటి నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు భగవంతు, పకీర నాయక్ పాల్గొన్నారు

## సి ఎస్ పి రద్దుకై ఓ పి ఎస్ సాధనకై.

**- హలో గజ్వేల్ ఛలో ఎల్బీ స్టేడియం**

**- గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు వెలుగు నరేందర్**



**గజ్వేల్ ఆగష్టు 22**

సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్ తో (టీఎస్ సి పి ఎస్ఈయు) ఆద్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ లో ఉన్న ఎల్ బి స్టేడియంలో జరిగే చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభను ఆదివారం
గజ్వేల్ డివిజన్ లో ఉన్న సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులశీదరు విజయవంతం చేయాలని గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు వెలుగు నరేందర్ కోరారు.ఈ సందర్భంగా అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ ఈ సీపీఎస్ భూతం వలన ఉద్యోగి పదవి విరమణ అనంతరం ఎదురయ్యే ఆర్థిక భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.పాత పెన్షన్ విధానంతో ఆర్థిక, సామాజిక భద్రత ఉందని, పాత పెన్షన్ విధానం అమలు అయ్యేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి సిపీస్ ఉద్యోగి ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని కోరారు.గజ్వేల్ లోని ఐఓసి గ్రౌండ్ నుండి మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్ కు బస్సులు బయలుదేరుతాయని, తప్పకుండా అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.

## ఒడిశా నుంచి తెలంగాణకు తరలిస్తున్న రూ.1.75 కోట్ల హ్యాషిష్ ఆయిల్ పట్టివేత

**● 14.2 కిలోల హ్యాషిష్ ఆయిల్ స్వాధీనం.. ఇద్దరు అరెస్ట్**






**మల్కాజిగిరి కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో, ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**

ఒడిశా నుంచి తెలంగాణకు భారీగా హ్యాషిష్ ఆయిల్ తరలిస్తున్న అంతర్రాష్ట్ర మాదకద్రవ్య రవాణా ముఠాను ఎల్బీనగర్ ఎస్ఓటీ, నాగోలు పోలీసులు ఛేదించారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు 14.2 కిలోల హ్యాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ. 1.75 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు.

ఈ కేసు నాగోలు పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 529/2026, ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 8(c) r/w 20(b)(ii)(C), 29 కింద నమోదు చేశారు.

**గౌరెల్లి ఎక్స్‌రోడ్డులో పట్టివేత**

ఆగస్టు 21న మధ్యాహ్నం ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై హ్యాషిష్ ఆయిల్‌ను గౌరెల్లి రోడ్ వైపు తరలిస్తున్నారన్న సమాచారం పోలీసులకు అందింది. దీంతో ఎస్ఓటీ ఎల్బీనగర్ జోన్ బృందం, నాగోలు పోలీసులు గౌరెల్లి ఎక్స్‌రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఞా39=ఎ6425 నంబర్ గల యమహా మీ–15 బైక్‌ను ఆపి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద ఉన్న రెండు బ్యాగులను తనిఖీ చేయగా ఒక్కొక్క బ్యాగులో ఏడు పారదర్శక ప్యాకెట్ల చొప్పున మొత్తం 14 ప్యాకెట్లలో నల్లటి రంగులో ఉన్న హ్యాషిష్ ఆయిల్ లభించింది. మొత్తం 14.2 కిలోల హ్యాషిష్ ఆయిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

**గతంలోనూ గంజాయి కేసులు**

అరెస్టయిన నిందితులను తల్లె నాగరాజు (30), లినాగుల నారాయణ ఏ కిరణ్ (39)లిగా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ అల్లూరి సీతారామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు. నాగరాజుపై గతంలో గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 10 కిలోల గంజాయి కేసు నమోదు కాగా, నారాయణ ఏ కిరణ్‌పై ఎస్.కోట పోలీస్ స్టేషన్ పరిధిలో 140 కిలోల గంజాయి కేసు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

**ఒక్కొక్కరికి రూ.లక్ష ఆశ చూపిన సరఫరాదారు**

పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా సింగవరం గ్రామానికి చెందిన తామర గోపాల్ అనే వ్యక్తి నిందితులను సంప్రదించి, ఒడిశా సరిహద్దు నుంచి హైదరాబాద్‌కు హ్యాషిష్ ఆయిల్ తరలించాలని చెప్పినట్లు పోలీసులు తెలిపారు.ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున నగదు ఇస్తానని ఆశ చూపిన గోపాల్, 7 కిలోల చొప్పున రెండు బ్యాగుల్లో హ్యాషిష్ ఆయిల్‌ను అప్పగించినట్లు నిందితులు విచారణలో వెల్లడించారు. పోలీసుల తనిఖీలను తప్పించుకునేందుకు గ్రామీణ మార్గాల మీదుగా బైక్‌పై హైదరాబాద్‌కు వస్తున్న సమయంలో వీరిని పోలీసులు పట్టుకున్నారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత డెలివరీ చేయాల్సిన వ్యక్తి వివరాలు, తదుపరి సూచనలు ఇస్తానని గోపాల్ చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం తామర గోపాల్ పరా రీలో ఉన్నాడని, అతడి కోసం పోలీసులు గాలింపు చేపట్టారు.

**భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం**

ఈ కేసులో మొత్తం 14.2 కిలోల హ్యాషిష్ ఆయిల్, రెండు మొబైల్ ఫోన్లు, యమహా మీ–15 ద్విచక్ర వాహనం, రూ. 2,500 నగదు స్వాధీనం చేసుకున్నారు.మాదకద్రవ్యాల సరఫరా గొలుసును ఛేదించేందుకు మల్కాజిగిరి పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఞూ తెలిపారు. డ్రగ్స్ సరఫ రాదారులు, పెడ్లర్లు, వినియోగదారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు సంబం ధించిన సమాచారం ఉంటే పోలీసులకు అందించి సహకరి ంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ అరెస్టులు మల్కా జిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఞూ ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఎల్బీన గర్ జోన్ డీసీపీ బి. అనురాధ, ఞూ, ఎస్ఓటీ డీసీపీ కె. మనోహర్, అదనపు డీసీపీ ఎం.డి. షాకీర్ హుస్సేన్, ఎల్బీనగర్ డివిజన్ ఇన్‌చార్జ్ ఏసీపీ పి. కాశీరెడ్డి, నాగోలు ఇన్‌స్పెక్టర్ మకూ బ్ల్ జానీ, ఎస్ఓటీ ఎల్బీనగర్ జోన్ ఇన్‌స్పెక్టర్ కె. ప్రతాప్ రెడ్డితో పాటు ఎస్ఓటీ, నాగోలు పోలీసు సిబ్బంది సమన్వయంతో నిర్వహించారు.

## అక్రమ ఆయుధాల విక్రయానికి చెక్.. అంతర్రాష్ట్ర నేరస్థుడి అరెస్ట్

**- రెండు 9ఎంఎం పిస్టల్స్, 19 బుల్లెట్లు, డబుల్ బ్యారెల్ తపంచా స్వాధీనం**



**మల్కాజిగిరి కమిషనరేట్,క్రైమ్ బ్యూరో ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**

అక్రమంగా తుపాకులు కొనుగోలు చేసి హైదరాబాద్‌లో నేరస్థులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న అంతర్రాష్ట్ర నేరస్థుడిని మల్కాజిగిరి ఎస్ఓటీ జోన్ టీమ్, బొల్లారం లా అండ్ ఆర్డర్ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి రెండు 9ఎంఎం పిస్టల్స్, మూడు మ్యాగజైన్లు, 17 లైవ్ రౌండ్లు, ఒక డబుల్ బ్యారెల్ తపంచా, రెండు లైవ్ రౌండ్లు, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన పర్భన్స్ కుమార్ (27) ప్రస్తుతం చెర్లపల్లి ప్రాంతంలో నివాసం ఉంటూ కూలీగా పని చేస్తున్నాడు. గతంలో గంజాయి కేసులో అరెస్టయిన అతడు సుల భంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమ ఆయుధాల కొనుగోలు, విక్రయాలకు పాల్పడాలని పథకం వేసుకున్నాడు.

**బీహార్ నుంచి ఆయుధాల కొనుగోలు**

ఈ నెల 10న బీహార్‌కు వెళ్లిన పర్భన్స్ కుమార్ అక్కడ సోను అనే వ్యక్తిని సంప్రదించినట్లు పోలీసులు తెలిపారు. తక్కువ ధరకు ఆయుధాలను కొనుగోలు చేసి హైదరాబాద్‌లో నేర కార్యకలాపాలకు పాల్పడే వారికి ఎక్కువ ధరకు విక్రయించేందుకు రెండు 9ఎంఎం పిస్టల్స్, 17 బుల్లెట్లు, మూడు మ్యాగజైన్లు, ఒక డబుల్ బ్యారెల్ తపంచా, రెండు బుల్లెట్లను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.

**సాధన మందిర్ వద్ద పట్టివేత**

ఈ నెల 22న తెల్లవారుజామున సుమారు 5.50 గంటల సమయంలో బొల్లారం పరిధిలోని సాధన మందిర్ సమీపంలో పర్భన్స్ కుమార్ సంచరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అం దింది. దీంతో ఎస్ఓటీ మల్కాజిగిరి జోన్ టీమ్, బొల్లారం పోలీ సులు సంయుక్తంగా చేసి అతడిని అదుపులోకి తీసుకున్నారు.
అతడి వద్ద తనిఖీ చేయగా అక్రమ ఆయుధాలు, మందుగుండు సామగ్రి బయటపడింది. మొత్తం మూడు తుపాకులు, 19 లైవ్ రౌండ్లు, మూడు మ్యాగజైన్లు స్వాధీనం చేసుకున్నారు.

**గతంలోనూ గంజాయి కేసు**

పర్భన్స్ కుమార్‌పై గతంలో చెర్లపల్లి పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 149/2024లో ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదై అరెస్ట్ అయినట్లు పోలీసులు తెలిపారు. డ్రై గంజాయి, గంజాయి చాక్లెట్ల విక్రయానికి పాల్పడిన కేసులో అతడిపై చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.
ఈ కేసుకు సంబంధించి బొల్లారం పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 194/2026, ఆయుధాల చట్టంలోని సెక్షన్లు 25(1A), 25(1B)(a) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**నేరాలకు ఆయుధాలు విక్రయించాలనే కుట్ర**




నిందితుడు బీహార్ నుంచి తక్కువ ధరకు ఆయుధాలను తీసుకొచ్చి హైదరాబాద్‌లో నేరాలకు పాల్పడే వ్యక్తులకు అధిక ధరకు విక్రయించాలని ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ అక్రమ ఆయుధాల వెనుక ఉన్న వ్యక్తులు, కొనుగోలుదారుల వివరాలపై కూడా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.
మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, IPS మీడియాతో మాటా ్లడుతూ, అక్రమ ఆయుధాల కలిగి ఉండటం తీవ్రమైన నేరమని తెలిపారు. నేరాలకు ఉపయోగించే ఆయుధాల సరఫరా గొలుసును అడ్డుకునేందుకు పోలీసులు నిరంతరం నిఘా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. అక్రమంగా ఆయుధాలు కొనుగోలు చేయడం, విక్రయించడం లేదా కలిగి ఉండటం చట్టపరంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అక్రమ ఆయుధాల కొనుగోలు, విక్రయాలు లేదా నిల్వకు సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేసి నేర రహిత సమాజ నిర్మాణంలో సహకరించాలని కమిషనర్ సుమతి ప్రజలను కోరారు.ఈ ఆపరేషన్ మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి, ఞూ ప్రత్యక్ష పర్య వేక్షణలో, మల్కాజిగిరి జోన్ డీసీపీ చి. శ్రీధర్, ఞూ, ఎస్ఓటీ డీసీపీ కె. మనోహర్, జవహర్‌నగర్ ఏసీపీ ఎస్. చక్రపాణి, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ జి. గణయ్య, బొల్లారం ఎస్‌హెచ్ఓ ఎన్. రామ లక్ష్మణ రాజు, ఎస్ఐలు ఎం. సాయికుమార్, జి. లక్ష్మయ్యతో పాటు ఎస్ఓటీ మల్కాజిగిరి జోన్ టీమ్–×, బొల్లారం పోలీసుల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో ఘనంగా రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి 157వ జయంతి వేడుకలు





**హైదరాబాద్, క్రైమ్ బ్యూరో ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**
రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి 157వ జయంతి వేడుకలను రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి తెలంగాణ పోలీస్ అకాడమీలో అకాడమీ అధికారులు, ఆర్‌బీవీఆర్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ ప్రాంగణంలోని రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి విగ్రహానికి అకాడమీ అధికారులు, ఆర్‌బీవీఆర్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతినిధులు, పోలీస్ అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**పోలీస్ వ్యవస్థకు వెంకట రామిరెడ్డి ఆదర్శం**
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్ మాట్లాడుతూ, రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి పేరు తెలంగాణ పోలీస్ అకాడమీతో పాటు మొత్తం పోలీస్ వ్యవస్థకు నిరంతర స్ఫూర్తినిస్తోందన్నారు.
పేదలు, బలహీన వర్గాల ప్రజలకు వెంకట రామిరెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని, పోలీస్ సేవలకు ఆయన ఒక నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శిక్షణార్థుల సంక్షేమం కోసం ఆయన ఏర్పాటు చేసిన నిధి ద్వారా శిక్షణార్థుల పట్ల ఆయనకున్న శ్రద్ధ, దూరదృష్టి స్పష్టమవుతాయని తెలిపారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఆయన పేరుతో తెలంగాణ పోలీస్ అకాడమీని మరింత అభివృద్ధి చేసుకోవడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్ పోలీస్ అధికారులకు వెంకట రామిరెడ్డి జీవితం, సేవలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

**విద్యారంగంలో విశేష సేవలు**



ఆర్‌బీవీఆర్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొండ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ, రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు. విద్య ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేసేందుకు అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేసి, ఎంతోమందికి విద్యావకాశాలు కల్పించిన ఆయన సేవలను కొనియాడారు. సమాజ సేవ, విద్యాభివృద్ధి, ప్రజాసేవలో ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆదర్శంగా వెంకట రామిరెడ్డి పోలీసింగ్ విధానంరిటైర్డ్ అడిషనల్ ఎస్పీ తిరుపతి రెడ్డి రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి బాల్యం, ఆయన ఎదిగిన తీరు, పోలీస్ శాఖలోకి వచ్చిన విధానం తదితర అంశాలను వివరించారు. నిజాం కాలంలో హైదరాబాద్ కొత్వాల్‌గా ఆయన నిర్వహించిన బాధ్యతలు, ప్రజలతో ఆయన వ్యవహరించిన తీరు, పోలీసింగ్‌లో ఆయన అనుసరించిన ప్రత్యేక విధానాలను వివరించారు. ప్రజల భద్రత, సంక్షేమం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ ఆయన అందించిన పోలీస్ సేవలు నేటి పోలీస్ అధికారులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. ప్రస్తుత పోలీస్ అధికారులు, శిక్షణార్థులు రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

**ప్రత్యేక అతిథులకు జ్ఞాపికలు**
కార్యక్రమం అనంతరం ఆర్‌బీవీఆర్ఆర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షుడు కొండ లక్ష్మీకాంతరెడ్డి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ తిరుపతి రెడ్డిలకు తెలంగాణ పోలీస్ అకాడమీ తరఫున జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ కె.ఆర్.కె. ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్లు వేమా శ్రీనివాసరెడ్డి, యార్లగడ్డ రాంబాబు, వేముల శ్రీనివాసరావు, నరహరి, డీఎస్పీలు ఆదూరి శ్రీనివాసరావు, కృష్ణ, తోట శ్రీనివాసులు, తిరుపతి, జగదీశ్వర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, అకాడమీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజాబహద్దూర్ వెంకట రామిరెడ్డి ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ నిర్వహించిన 157వ జయంతి వేడుకలు ఘనంగా ముగిశాయి.

# ప్రమాదాల నివారణకు విద్య, అమలు, ఇంజినీరింగ్, అత్యవసర సేవలపై దృష్టి: సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్.

**సైబరాబాద్ కమిషనరేట్:క్రైమ్ బ్యూరో ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**
రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వ శాఖలు, పోలీస్ విభాగం, ప్రైవేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ఐపీఎస్ అన్నారు. హైదరాబాద్‌ను రోడ్డు భద్రతలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో హోండా మోటార్ సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సర్వేజనా ఫౌండేషన్, సైబరాబాద్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన "రోడ్డు భద్రతలో ఆదర్శ పట్టణం -- హైదరాబాద్" కార్యక్రమాన్ని శనివారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, ట్రాఫిక్ విభాగం జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఐపీఎస్, హోండా సంస్థ కార్పొరేట్ వ్యవహారాల నిర్వహణ విభాగం అధిపతి ప్రభు నాగరాజ్, సర్వేజనా ఫౌండేషన్ చైర్మన్ డా. ఎ.వి. గురవ రెడ్డి, సీఈవో డా. బి. జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ డా. ఎం. రమేష్ మాట్లాడుతూ.. రోడ్డు భద్రతపై అవగాహనను చిన్నప్పటి నుంచే కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం ద్వారా బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారులను తీర్చిదిద్దవచ్చన్నారు. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో అధిక సంఖ్యలో ప్రాణనష్టం జరుగుతోందని పేర్కొన్న సీపీ.. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఒక కుటుంబానికి ఆధారమైన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక, సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. తనకు గతంలో జరిగిన ప్రమాదంలో సీటు బెల్ట్ ధరించి ఉండటం వల్ల తీవ్ర గాయాల నుంచి బయటపడిన అనుభవాన్ని సీపీ ఈ సందర్భంగా వివరించారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా విలువైన ప్రాణాలను కాపాడవచ్చని ప్రజలకు సూచించారు.





**ప్రమాద ప్రాంతాల్లో ఇంజినీరింగ్ లోపాల గుర్తింపు**
ట్రాఫిక్ విభాగం జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ మాట్లాడుతూ.. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి వాటి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. రహదారుల రూపకల్పనలో ఉన్న లోపాలను గుర్తించి సరిదిద్దడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రమాద ప్రాంతాల పరిశీలనలో హోండా సంస్థ ప్రతినిధులను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. కేవలం ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయడం మాత్రమే కాకుండా, రహదారుల నిర్మాణం, రూపకల్పనలో ఉన్న లోపాలను సరిచేయడం కూడా రోడ్డు భద్రతలో కీలకమన్నారు.
ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తు నివారణే ముఖ్యంసర్వేజనా ఫౌండేషన్ సీఈవో డా. బి. జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అత్యంత ముఖ్యమన్నారు. సురక్షిత రహదారులు, సమర్థవంతమైన నిబంధనల అమలు, అత్యవసర వైద్య సేవలు రోడ్డు ప్రమాదాల నివారణలో కీలకమని తెలిపారు.
సర్వేజనా ఫౌండేషన్ చైర్మన్ డా. ఎ.వి. గురవ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాద బాధితులకు వైద్య సేవలు అందించిన అనుభవంతో రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రమాదాల అనంతరం ప్రాణాలను కాపాడటంతో పాటు ప్రమాదాలు జరగకుండా ముందస్తు




చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో 2022లో సర్వేజనా ఫౌండేషన్‌ను స్థాపించినట్లు వివరించారు. నాలుగు అంశాల ఆధారంగా రోడ్డు భద్రత చర్యలుహోండా సంస్థ కార్పొరేట్ వ్యవహారాల నిర్వహణ విభాగం అధిపతి ప్రభు నాగరాజ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల కారణంగా జరిగే మరణాలు, గాయాలను తగ్గించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. ప్రపంచవ్యాప్తంగా 43 దేశాల్లో రోడ్డు భద్రత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్య, నిబంధనల అమలు, రహదారి ఇంజినీరింగ్, అత్యవసర సేవలు అనే నాలుగు ప్రధాన అంశాల ఆధారంగా రోడ్డు భద్రత కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, భద్రతా సూచికల ఏర్పాటు, రహదారి ఇంజినీరింగ్ మెరుగుదలలు, అత్యవసర స్పందన వంటి చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. సురక్షిత రహదారులు.. సురక్షిత ప్రాణాలు సర్వేజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ప్రమాదాల ద్వారా జరిగే మరణాలు, గాయా లను నివారణ ద్వారా అరికట్టే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజలు, ఇతర భాగస్వామ్య సంస్థలతో కలిసి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. "రోడ్డు భద్రతలో ఆదర్శ పట్టణం -- హైదరాబాద్" కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను ఆదర్శ రోడ్డు భద్రత నగరంగా తీర్చిదిద్దడం, ప్రజ ల ప్రవర్తనలో సానుకూల మార్పు తీసుకురావడం, రోడ్డు ప్రమా దాలు, మరణాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. "విలువైన జీవితానికి సురక్షిత ప్రయాణం -- సురక్షిత రహదారులు, సురక్షిత ప్రాణాలు" అనే సందేశంతో ప్రజల్లో నిరంతర రోడ్డు భద్రత అవగాహన కల్పించేందుకు చర్యలు కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# టీటీడీ భూమికి రెవెన్యూ అధికారుల సర్వే ప్రక్రియ ప్రారంభం:



**చిట్యాల, ఆగస్టు 22**
నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని భువనగిరి రోడ్డులో ఉన్న టీటీడీ కళ్యాణ మండపం భూమి వ్యవహారంపై రెవెన్యూ అధికారులు శనివారం సర్వే ప్రక్రియను ప్రారంభించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. చిట్యాల పట్టణంలోని 649 సర్వే నంబర్‌లో టీటీడీకి సంబంధించిన ఎకరం 12 గుంటల భూమి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ భూమికి సంబంధించిన హద్దులను పూర్తిస్థాయిలో నిర్ధారించేందుకు శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సర్వే అనంతరం భూమి యొక్క వాస్తవ విస్తీర్ణం, హద్దులను స్పష్టంగా గుర్తించి, వాటిని రికార్డుల్లో నమోదు చేయడంతో పాటు హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. టీటీడీ కళ్యాణ మండపం భూమి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ సర్వేకు ప్రాధాన్యత ఏర్పడింది.

# రాజపేటలో సురవరం ప్రథమ వర్ధంతి వేడుకలు




**రాజాపేట ఆగస్టు 22**
రాజపేట మండలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రధమ వర్ధంతి శనివారం రాజపేటలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నిర్వహించారు. సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు దీని సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ సురవర సుధాకర్ రెడ్డి పార్లమెంటులో పేదల కోసం ఎన్నో చట్టాలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం ఆమోదించుటలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఎంపీ నిధులతో కమ్యూనిటీ ఆల్ ఇచ్చారని అన్నారు గ్రామాల్లో మౌలిక వసతులు ఎంపీ నిధుల నుండి ఇచ్చారని అన్నారు. నిరంతరం పేద ప్రజల గురించి ఆలోచించే గొప్ప నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇంజ హేమలత సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ్య గన్నమల్ల రాజయ్య రాములు సిద్ధులు శీను మంగ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరోసా



**రాజాపేట,ఆగష్టు 22**
రాజపేట మండలం లోని చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన బడే నాగరాజు,కోట కిష్టయ్య వారి కుటుంబాలన్ని గ్రామ శాఖ అధ్యక్షులు శాగ నవీన్ యూత్ అధ్యక్షులు నంగునూరు మనీ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాల నరసయ్య, ఉప సర్పంచ్ బొంత సుధాకర్. పి ఎ సి ఎస్ డైరెక్టర్ చెట్కూరి గౌరయ్య , 4వ వార్డు మెంబర్ సొల్లేటి స్వామి కవిత,బడే ఎల్లయ్య, మునిగడప కనకయ్య,బొడ్డు సురేష్, బడే రామచంద్రం, పెంట శ్రీహరి, మీస కృష్ణ , గ్యార రాములు, పల్లెపాటి నవీన్ , బొడ్డు కుమార్ ఎస్ కే .ఖాసిం,బడే మదరీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి సాయం



**రాజాపేట ఆగస్టు 22 :** రాజాపేట మండలం బేగంపేటలో ఇటీవల మరణించిన అంగన్వాడి ఆయా నాగారం దుంపల కిష్టమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం ను శనివారం గ్రామ సర్పంచ్ ఇండ్ల అనుశా సుమన్ ఉప సర్పంచ్ బద్దం మధుసూదన్ రెడ్డి లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్ చిగుళ్ల గణేష్, అనిత, సుభాషిని, సంధ్య, రవి రాములు కిరణ్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదివారం,
ఆగస్టు 23, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# తిరుమల శ్రీవారి పవిత్రోత్సవాలు- ఈ ఆగమ సంప్రదాయం విశిష్టత మీకు తెలుసా

కలియుగ ప్రత్యక్ష దైవం, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడ్ని శాస్త్రోక్తంగా పూజించడం బ్రహ్మాదులకు కూడా సాధ్యం కానిపని. అలాంటిది మానవమాత్రులకు శ్రీవారిని శాస్త్రోక్తంగా పూజించడం దుర్లభమే! స్వామివారికి నిత్యపూజలు, వారోత్సవ పూజలు, పక్షోత్సవ పూజలు, మాసోత్సవ పూజలు, సంవత్సరోత్సవ పూజలు అంటూ ఏడాది మొత్తం నిత్యకల్యాణం, పచ్చ తోరణంగా తిరుమల ఆనంద నిలయం భాసిల్లుతుంటుంది. ఈ క్రమంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో శ్రీవారికి జరిగే పవిత్రోత్సవాలు అత్యంత విశిష్టమైనవి. ఇంతకూ ఈ పవిత్రో త్సవాలు ఎప్పటి నుంచి? ఈ ఉత్సవాలు ఎందుకు నిర్వహిస్తారు? ఎన్ని రోజులు నిర్వహిస్తారు అనే విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.



**కనరో భాగ్యం!**

శ్రీవారి జరిగే ప్రతి ఉత్సవం నయనానందకరం, చూసిన కళ్లకు ఎనలేని భాగ్యం. శ్రీవారికి జరిగే అన్ని ఉత్సవాల్లో పవిత్రోత్సవాలు ఎంతో ప్రత్యేకం! ఆగస్టు 23, ఆదివారం నుంచి శ్రీవారి పవిత్రోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎల ప్రత్యేకత గురించి తెలుసుకుందాం.

**పవిత్రోత్సవాలు ఎప్పటి నుంచి?**

తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రతి శ్రావణ మాసంలో 3 రోజుల పాటు జరిగే ఈ పవిత్రోత్సవాలకు ఆగస్టు 22, శనివారం అంకురార్పణ జరుగుతుంది. ఆగస్టు 25, మంగళవారంతో పవిత్రోత్సవాలు ముగుస్తాయి.

**పవిత్రోత్సవం అంటే?**

కలియుగ దైవం శ్రీనివాసునికి ప్రతిరోజు ఎన్నో రకాల పూజలు జరుగుతూ ఉంటాయి. స్వామివారికి నిత్యం జరిగే నిత్యపూజల్లో, ఉత్సవాల్లో ద్రవ్య, మంత్రతంత్రాది, ఉచ్ఛారణాది లోపాలు చోటు చేసుకోవడం సహజం. ఇలా తెలిసో తెలియకో జరిగే దోష నివృత్తికి ఉత్సవ మూర్తులకు ఆచరించే ఒక ప్రాయశ్చిత్తం ఉంది. ఈ ప్రాయశ్చిత్తాన్నే పవిత్రారోపణం లేదా పవిత్రోత్సవం అంటారు. పవిత్రోత్సవం అంటే పరమ పవిత్రమైన ప్రాయశ్చిత్త మహోత్సవం. తిరుమల శ్రీనివాసుని సన్నిధిలో 15వ శతాబ్దం నుంచే ఈ పవిత్రోత్సవాలు జరుగుతున్నట్లు చారిత్రక ఆధారాలున్నాయి. సాళువ నరసింహరాయల కాలంలోనే ఈ పవిత్రోత్సవాలు తొలిసారిగా మొదలు పెట్టినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. అప్పట్లో ఐదు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలు విజయనగర సామ్రాజ్య పతనం తర్వాత నిలిచిపోయాయి. తిరిగి ఇరవైయవ శతాబ్దంలో ఈ పవిత్రోత్సవాలు తిరిగి ప్రారంభించినప్పటికీ రోజులకు మాత్రమే పరిమితమయ్యాయి.

**దోష పరిహారం**

శ్రీవారి ఆలయంలో సంవత్సరం మొత్తం చేసే పూజల్లో, ఉత్సవాల్లో జరిగే దోషాలను, నిత్య నైమిత్తిక కామ్య ఉత్సవాలైన బలి సమర్పణ, మాసోత్సవాలు, బ్రహ్మోత్సవాలలో, లోక కల్యాణార్థం నిర్వహించే యజ్ఞయాగాది క్రతువుల్లో మంత్ర, తంత్ర, క్రియారూప, శౌచ, అశౌచాది దోష నివృత్తి కోసం ఆచరించే పవిత్ర ఉత్సవమే పవిత్రోత్సవం.

**పవిత్రోత్సవం ఎలా చేస్తారు?**

పవిత్రోత్సవం సందర్భంగా శ్రీవారికి పూసలుగా అమర్చిన మాలలను ప్రతిష్టించి శ్రీవారికి, ఆలయ పరివార దేవతలకు సమర్పించడం ప్రధాన ఘట్టం! పవిత్ర సూత్రాలను ప్రధాన మంటపంలో ఉంచి వాటిని దర్భకొసలతో కూడిన పంచగవ్యాలతో సంప్రోక్షణ చేసి ఆగమోక్త విధానంగా వాటిని ప్రతిష్టించి, ఉక్త హోమం జరుపుతారు. అనంతరం ఉత్సవమూర్తులకు అష్టకలశ స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అటు తరువాత అర్చకుడు ఛత్రచామ నృత్య పింఛ గేయ సంయుక్తంగా ఆలయ ప్రదక్షిణ చేసి, దేవదేవుని విశేషంగా అర్చించి అష్టోత్తర శత పవిత్ర సూత్రాలను సమర్పిస్తారు.

**ఇదే పవిత్రారోపణం**

ఈ విధంగా దేవదేవునికి పవిత్ర సూత్రాలను యధాశక్తి ఆరోపణ చేయడమే పవిత్రారోపణం. అదేవిధంగా ఈ పవిత్రాలను పరివార దేవతలకు కూడా ఒక్కొక్కటి సమర్పించాలి. పవిత్రోత్సవం అనే పదానికి పవిత్రీకరణ కార్యక్రమమని పేరు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు చేస్తున్న కర్త వేలికి దర్భతో చేసిన పవిత్రాన్ని ధరించి చేయడం ఆనవాయితీ! ఇందువల్ల కార్యక్రమానికి పవిత్రత చేకూరుతుందని విశ్వాసం.

ఆలయాల్లో పవిత్రోత్సవాలు ఎందుకు చేస్తారు? ఆలయాల్లో తెలిసి తెలియక జరిగే దోష నివారణ కోసం ఏడాదికోసారి ఈ పవిత్రోత్సవాలు నిర్వహించడం సంప్రదాయం. అయితే ఇది బ్రహ్మోత్సవాది సందర్భాల్లో, అంతకు ముందు బలిపీఠాల వద్ద, మూల బేరం వద్ద, జనసమ్మర్దం వల్ల ఏర్పడే కాలుష్యానికి నివారణగా సంప్రోక్షణం కన్నా భిన్నమైనది. ఇందుకోసం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించడం పరిపాటి.

**భగవానుడే యంత్రంగా**

ఈ పవిత్రోత్సవ కార్యక్రమంలో జరిగే మంత్ర, వేద, పురాణ పారాయణాది కార్యక్రమాల ద్వారా సాక్షాత్తు మూలమూర్తే విద్యుదుత్పాదన యంత్రంగా పని చేయడం జరుగుతుంది. అందుకే ఈ కార్యక్రమానికి ఇంతటి విశిష్టత!

మూడు రోజుల ఉత్సవం

ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో మూడు రోజులపాటు వైభవోపేతంగా జరిగే ఈ పవిత్రోత్సవ కార్యక్రమం సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఉభయ దేవేరులతో కలిసి కల్యాణ మండపంలోని యాగశాలలో ఉంచి, పవిత్రోత్సవ కార్యక్రమం, పూర్ణాహుతి పూర్తయ్యాక ఆలయంలోని ప్రవేశింపజేస్తారు.

**ఏ రోజు ఏ ఉత్సవం?**

పవిత్రోత్సవాల్లో మొదటిరోజు పట్టు పోగులతో తులసి పూసలు, లేదా తామరతూడు సరంలా కనిపించే పవిత్రాలను యాగశాలలో ఉంచుతారు. రెండో రోజున శాస్త్రోక్త మర్యాదలతో ఈ పవిత్రాలను శ్రీవారి ఆలయానికి, బేడీ ఆంజనేయస్వామి ఆలయానికి, నడుమ గల ఇతర పరివార దేవతలకు సమర్పించడం జరుగుతుంది. మూడో రోజున పవిత్ర విసర్జనం జరుపబడి, పూర్ణాహుతితో పవిత్రోత్సవ కార్యక్రమం సమాప్తమవుతుంది.

**ఒక్క ఉత్సవం ఏడాది ఫలం**

ఈ పవిత్రోత్సవం మహా ప్రాయశ్చిత్తం కనుక ఏడాదికోసారి తప్పకుండా జరిపించాలి. లేదంటే ఆ ఏడాది శ్రీవారికి జరిపిన అన్ని ఉత్సవాలు. దేశం సుభిక్షంగా ఉంటుంది. అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీవారికి ఏడాది మొత్తం ఉత్సవాలు చేసిన పుణ్యం ఒక్క పవిత్రోత్సవాలతోనే కలుగుతుందని విశ్వాసం. ఈ పవిత్రోత్సవాలు సమయంలో శ్రీవారిని దర్శిస్తే కలిగే పుణ్యం అనంతం.

**ఓం నమో వేంకటేశాయ!**

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. న్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ఆటో దూకుడు- ఈ ఏడాది చిన్న కార్లదే హవా!



ఇలాంటి లక్షణాలు మీ భాగస్వామిలో కనిపిస్తే – బంధం ప్రమాదకరంగా మారినట్లేనట!

ప్రేమికులు, దంపతుల మధ్యలో అప్పుడప్పుడూ గొడవలు, భేదాభిప్రాయాలు సర్వసాధారణం. అయితే, ఇవి తరచూ జరుగుతున్నా, మీ భాగస్వామి కావాలనే మిమ్మల్ని టార్గెట్? చేసి శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నా.. ఆ బంధం ప్రమాదకరంగా మారుతోందన్న విషయాన్ని గుర్తించాలంటున్నారు రిలేషన్?షిప్ నిపుణులు. భాగస్వామిలో కనిపించే కొన్ని లక్షణాలు, వారి ప్రవర్తన ఆధారంగా ఈ ప్రమాదాన్ని ముందే పసిగట్టవచ్చని సూచిస్తున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!ఇలా ప్రవర్తిస్తున్నారా : భాగస్వామి మనకు తెలియకుండానే తప్పుదోవ పట్టిస్తుంటారని, నమ్మకం కోల్పోయేలా చేయడంతో పాటు బలహీనులుగా మార్చుతారని నిపుణులు చెబుతున్నారు. అన్ని రకాలుగా మనల్ని తమ అధీనంలోకి తెచ్చుకునే దాకా నిద్రపోరని చెబుతున్నారు. దీన్నే 'గ్యాస్?లైటింగ్'?గా పిలుస్తారంటున్నారు.అబద్ధాలు చెప్తున్నారా?: ప్రతి విషయంలోనూ అబద్ధాలు ఆడడం వేధించే భాగస్వామిలో ఎక్కువగా కనిపిస్తుందంటున్నారు నిపుణులు. ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి మరో తప్పు చేస్తుంటారని చెబుతున్నారు. అనవసర కోపాలు : చిన్న విషయానికే చిరాకు పడడం, కోప్పడడం, అరవడం వంటివి వీరి ప్రవర్తనలో ఎక్కువగా గమనించవచ్చని నిపుణులు పేర్కొంటున్నారు.జుట్టు విపరీతంగా రాలుతోందా? – 'హెయిర్ ట్రిమ్' చేస్తే ప్రయోజనం ఉంటుందా?భావోద్వేగాలపై దెబ్బ : శారీరకంగా, మానసికంగానే కాదు, భావోద్వేగాల పైనా భాగస్వామి దెబ్బకొడుతుంటారని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, భాగస్వామి మాటలు, చేష్ని బట్టి వారి హింసాత్మక ధోరణిని పసిగట్టచ్చని అంటున్నారు.మీరు ఏం చేసినా తప్పేనా?: మీపై అసూయాద్వేషాల్ని పెంచుకుంటారట. ఇలాంటి వాళ్లకు మీరు చేసే పనులు, మాట్లాడే మాటలు రుచించవని నిపుణులు చెబుతున్నారు. ప్రతి విషయంలోనూ అంటున్నారు.మీరు ఏం చేసినా తప్పేనా?: మీది తప్పన్నట్లుగా, వారిదే కరక్ట్ అన్నట్లుగా ప్రవర్తిస్తుంటారని అంటున్నారు. తద్వారా మీ ఆత్మవిశ్వాసం దెబ్బతింటుందని తెలియజేస్తున్నారు. నిర్లక్ష్యం చేయడం : అనుబంధంలో ముందు మీతో బాగానే వ్యవహరిస్తారని నిపుణులు చెబుతున్నారు. మీపై ప్రేమ కురిపిస్తారట. కానీ, రాన్రానూ మీపై ప్రేమ తగ్గిపోవడం, మిమ్మల్ని నిర్లక్ష్యం చేయడం, మీ కాల్స్ లేదా మెసేజ్?లకు స్పందించకపోవడం వంటివీ ప్రమాద సూచికలే అని అర్థం చేసుకోవాలని సూచిస్తున్నారు.ం

–జీపడరు : ఆరోగ్యకరమైన అనుబంధంలో అర్థం చేసుకోవడం, సర్దుకుపోవడం లాంటివి ఉంటాయి. కానీ, మిమ్మల్ని వేధించాలని చూసే భాగస్వామి ఏ విషయంలోనూ రాజీ పడరని, మీతో ఏకీభవించరని, వాళ్ల మాటే చెల్లుబాటయ్యేలా వ్యవహరిస్తారని నిపుణులు చెబుతున్నారు.ఫ్రెండ్స్ సర్కిల్ : ఒక వ్యక్తితో బంధాన్ని ఏర్పరచుకునే ముందు.. వారికి ఫ్రెండ్స్? సర్కిల్ ఉందో, లేదో చూసుకోవడమూ ముఖ్యమంటున్నారు నిపుణులు. ఎందుకంటే, తనకు స్నేహితులు లేరంటే తన వ్యక్తిత్వం అంత మంచిది కాకపోవచ్చనడానికి ఓ సంకేతమని.. అనుమానించడంలోనూ తప్పు లేదని చెబుతున్నారు. ముందు ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసి కమిట్ అయినా.. ఆ తర్వాత జాగ్రత్తపడాలని సూచిస్తున్నారు.డేంజర్ బెల్స్! : 'అనుమానం పెనుభూతం!' అని పెద్దలు అంటుంటారు. వేధించే భాగస్వామిలో ఇది ఎక్కువగా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, ప్రతి విషయంలో మిమ్మల్ని అనుమానించడం, మీ ఫోన్ సంభాషణలు చాటుగా వినడం వంటివి చేస్తుంటారట.కాబట్టి, ఇలాంటి లక్షణాలు మీ భాగస్వామిలో కనిపిస్తే.. రాబోయే ప్రమాదాన్ని ముందే పసిగట్టి సరైన నిర్ణయం తీసుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

# లంచ్ తర్వాత నిద్రొస్తోందా - ఈ ఫార్ములాతో చెక్‌పెట్టొచ్చంటున్న నిపుణులు!



మధ్యాహ్నం భోజనం చేశాక.. కొందరికి నిద్రొచ్చినట్లుగా, మగతగా ఫీలవుతుంటారు. ఇంట్లో ఉంటే కాసేపు పడుకోవచ్చు. కానీ, ఆఫీసులో ఉండే వారికి వీలు కాదు కదా! ఇలా మగతగా ఉన్నప్పుడు చేసే పనిపై ఏకాగ్రత పెట్టలేమంటున్నారు నిపుణులు. అలాగని, కాసేపు రిలాక్స్ అవుదామంటే కుదరకపోవచ్చని చెబుతున్నారు. అందుకే, ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే కొన్ని అంశాలు దృష్టిలో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!10 నిమిషాల నడక వల్ల : తిన్న వెంటనే శరీరం రిలాక్స్ అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీంతో నిద్రొచ్చినట్లుగా అనిపిస్తుందట. కాబట్టి, తిన్న వెంటనే సీట్లో వాలిపోకుండా, ఓ పది నిమిషాల పాటు నడక మంచిదని సూచిస్తున్నారు. దీనివల్ల శరీరంలో ఆక్సిజన్ స్థాయిలు పెరిగి.. అవయవాలకు రక్త ప్రసరణ మెరుగవుతుందని తెలియజేస్తున్నారు. తద్వారా శరీరం తిరిగి శక్తిని కూడగట్టుక ుంటుందని తెలియజేస ్తున్నారు. భోజనం చేసిన తర్వాత 10 నుంచి 30 నిమిషాల పాటు నడవడం మంచిదని పేర్కొం ది.చూయింగ్? గమ్? నమిలితే నిద్రమత్తు వదిలిపోతుందని ఓ అధ్యయనంలో పేర్కొంది. అయితే, అది కూడా ఐదు నుంచి 10 నిమిషాలు చాలట.డీహైడ్రేషన్ వల్ల : శరీరం డీహైడ్రేషన్?కి గురైనా అలసిపోయినట్లుగా అనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, రోజూ సరైన మోతాదులో నీళ్లు తాగడం తప్పనిసరంటున్నారు. అలాగే, మధ్యాహ్నం భోజనం తర్వాత కూడా కొంత విరామం ఇచ్చి నీళ్లు, ఇతర పానీయాలు వల్ల శరీరం పునరుత్తేజితమవుతుందని తెలియజేస్తున్నారు. రోజంతా పుష్కలంగా నీరు తాగడం వలన చురుకుదనం మెరుగుపడి, నిద్రమత్తును దూరంగా ఉంచవచ్చని ంశ్రీవవజూటశీబఅ–ఞ్‌ఱశీఅ పేర్కొంది.భోజన సమయంలో నీరు ఏమంటున్నారంటే!కడుపు నిండా భోజనం : చాలా మంది మధ్యాహ్న భోజనం కడుపు నిండుగా తినాలనుకుంటారు. అయితే నిద్ర రావడానికి, మగతగా అనిపించడానికి ఇదీ ఓ కారణమంటున్నారు నిపుణులు. అతిగా తినడం వల్ల కడుపు ఉబ్బరంగా, అసౌకర్యంగా అనిపిస్తుందని, ఫలితంగా శరీరం విశ్రాంతిని కోరుకుంటుందని పేర్కొంటున్నారు. కాబట్టి, ఒకేసారి ఎక్కువ మొత్తంలో తినకుండా, తక్కువ మోతాదుల్లో ఎక్కువసార్లు తినేలా ప్లాన్? చేసుకోవాలని తెలియజేస్తున్నారు.ప్రశాంతంగా నిద్రపోవడం : రాత్రిళ్లు కనీసం 7–8 గంటలు ప్రశాంతంగా నిద్రపోయిన వారిలో ఈ మగత ఫీలింగ్ ఉండదట. కాబట్టి, రాత్రిళ్లు సుఖంగా నిద్రపోయేలా అలవాటు చేసుకోవాలంటున్నారు నిపుణులు. రాత్రి నిద్ర సరిగ్గా లేకపోతే మరుసటి రోజు మధ్యాహ్న భోజనం తర్వాత ఇంకా ఎక్కువవుతుందనిఎక్కువగా కాఫీ, టీలు తాగుతున్నారా?: కాఫీ, టీలు ఎక్కువగా తాగడం వల్ల రాత్రుళ్లు సరిగా నిద్ర పట్టక, పగటి పూట మగతగా ఉండే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే, రోజుకు ఒకటి లేదా రెండు కప్పులకు మించి తీసుకోకపోవడమే ఆరోగ్యకరమని తెలియజేస్తున్నారుఅయితే, ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. లంచ్ తర్వాత మగతగా, అలసటగా అనిపిస్తే మాత్రం.. ఇన్సులిన్ సెన్సిటివిటీ, హార్మోన్ల అసమతుల్యత, రక్తహీనత వంటి సమస్యలు కూడా కారణం కావచ్చని

# మహిమాన్విత సప్తముఖ ఆంజనేయస్వామి క్షేత్రం- ఒక్కసారి దర్శించుకుంటే సర్వరోగాలు మటుమాయం!



ఆంజనేయుణ్ణి స్మరించడం వల్ల శారీరక, మానసిక రోగాలు దూరమవుతాయి. నిరాశ, నిస్పృహ, నైరాశ్యం వంటివి తొలగిపోతాయి. బుద్ధి, మనసు చురుకుగా మారుతుంది. మాటల్లో స్పష్టత, శక్తి పెరుగుతుంది. ఎంతటి కష్టమైనా కార్యాన్నైనా అవలీలగా సాధించగల ధైర్యం చేకూరుతుంది. ఇవన్నీ భక్తితో హనుమను స్మరణ చేసిన ఫలితంగా లభించే వరాలు. ఎక్కడెక్కడ రామనామం కీర్తిస్తారో అక్కడక్కడా హనుమ సూక్ష్మ రూపంలో ఉంటాడని అంటారు. రామాలయం లేని ఊరు, హనుమను ఉపాసించని వ్యక్తి ఉండరంటే అతిశయోక్తి కాదు. సాధారణంగా హనుమ ఆలయాల్లో ఏకముఖంతోనే దర్శనమిస్తుంటాడు. అక్కడక్కడా పంచముఖ హనుమ ఆలయాలను కూడా చూస్తూ ఉంటాం. కానీ సప్తముఖ ఆంజనేయస్వామి ఆలయం గురించి ఎప్పుడైనా విన్నారా! ఎక్కడైనా చూశారా! ఈ అరుదైన ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.సప్తముఖ ఆంజనేయస్వామి దేవాలయ ం"బుద్ధిర్బలం ుశో ధైర్యం నిర్భయత్వం మరోగతంఅజాడ్యం వాక్పటుత్వం చ హనుమత్ స్మరణాద్భవేత్ !"

అని వాల్మీకి రామాయణంలోని సుందరకాండలో వివరించి ఉంది. ఆంజనేయ స్వామిని స్మరించడం ద్వారా మనకు బుద్ధి, బలం, యశస్సు, ధైర్యం, నిర్భయత్వం, రోగరహితత్వం, జడత్వం లేని చురుకుదనం, వాక్పటుత్వం వంటి అనేక సద్గుణాలు లభిస్తాయని ఈ శ్లోకం తెలియజేస్తుంది.

సమయస్ఫూర్తి

చక్కని ఆలోచనను సరైన సమయంలో అందించగల బుద్ధి, ఆ ఆలోచనలను అమలు చేయగల మనోబలం, వాటి ద్వారా సాధించిన సత్ఫలితాల వల్ల కలిగే కీర్తి, ఆ కీర్తి ద్వారా మరిన్ని మంచి పనులు చేయగల ధైర్యం, ఆ ధైర్యంతో భయరహితంగా జీవించడం ఇవన్నీ ఆంజనేయ స్వామి కృపతో మాత్రమే సాధ్యమవుతాయి. మనం ఎన్నో చోట్ల హనుమాన్ ఆలయాలను దర్శించి ఉంటాం కానీ ఈ ఆలయం మాత్రం కొంత ప్రత్యేకం! ఎందుకంటే హనుమ ఇక్కడ సప్తముఖాలతో దర్శనమిస్తాడు. ఈ ఆలయ విశేషాలేంటో చూద్దాం

పవిత్రమైన లోంక క్షేత్ర విశేషాలు

హైదరాబాద్ నుంచి సుమారు 70 కి.మీ దూరంలో, వికారాబాద్ జిల్లా పరిగి సమీపంలోని కాలాపూర్ అటవీ ప్రాంతంలో ఈ మహిమాన్వితమైన సప్తముఖ ఆంజనేయస్వామి దేవాలయం వెలసి ఉంది. దట్టమైన అడవులు, కొండలు ప్రశాంతమైన వాతావరణం నడుమ, ప్రకృతి ఒడిలో వెలసి ఉన్న ఈ ఆలయ స్థల పురాణం గురించి తెలుసుకుందాం.

స్థల పురాణం

త్రేతాయుగంలో శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు ఈ ప్రాంతంలో సంచరించినట్లు పురాణాల్లో వివరించి ఉంది. అందుకే ఈ క్షేత్రం అత్యంత పవిత్రమైనదిగా భక్తులు విశ్వసిస్తారు.

ఆలయ విశేషాలు

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో స్వయంభుగా వెలసిన ఆంజనేయ స్వామి క్షేత్రాలు ఎన్నో ఉన్నాయి. వాటిల్లో ఈ సప్తముఖ ఆంజనేయస్వామి ఆలయం కూడా ఒకటి. సుమారు 200 సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయం గురించి అనేక ఆధ్యాత్మిక గ్రంథాల్లో వివరించి ఉంది. త్రేతాయుగంలో శ్రీరాముడు సీత లక్ష్మణులు ఈ ప్రాంతంలో కొంతసేపు గడిపినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

చందనం పూత

గర్భాలయంలో కొలువై ఉన్న సప్తముఖ ఆంజనేయస్వామి విగ్రహం గంభీరంగా ఉంటుంది. ఇక్కడ స్వామివారి ఏడు ముఖాలకు చందనం అలంకరించడం ఈ ఆలయం ప్రత్యేకత.పవిత్ర పుష్కరిణి సప్తముఖ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో పుష్కరిణి కూడా ఉంది. ఇందులో స్నానం ఆచరిస్తే సర్వ రోగాలు పోతాయని భక్తుల విశ్వాసం. ఈ ఆలయాన్ని సుమారు 200 సంవత్సరాల క్రితం నిర్మించారు. ఇక్కడ గల ఒక నది దక్షిణం నుంచి ఉత్తరానికి ప్రవహిస్తూ "కాగ్నా నది" లో సంగమిస్తుంది. వేసవిలో కూడా ఈ నది ప్రవహిస్తూనే ఉంటుంది. భూగర్భంలో నుంచి పైకి పొంగి పారే ఈ నది మీదనే పవిత్ర పుష్కరిణిని నిర్మించారు. భక్తులు ఈ నదిలో స్నానం చేసి శ్రీ సప్త ముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకొంటారు.

సర్వ రోగ నివారిణిఈ నదిలోని నీరు గంగా జలం వలె పవిత్రమైనది. అందుకే ఈ క్షేత్రానికి వచ్చిన భక్తులు ఈ పుణ్య జలాన్ని పాత్రల్లో నింపుకొని ఇళ్లకు తీసుకొని వెడతారు. ఈ జలాన్ని ఇంట్లో చల్లుకొని పవిత్రం చేసుకొంటారు. పైరు పంటల మీద ఈ నీళ్లు చల్లితే చీడ పీడలు అన్నీ తొలగి పంటలు బాగా పండుతాయని ప్రజల విశ్వాసం. అందుకే ఈ నదిలోని నీటిని సర్వ రోగ నివారిణి అంటారు. అంతేకాదు ఈ పుష్కరిణిలో స్నానం చేసి స్వామివారిని దర్శించుకుంటే సకల రోగాలు, దరిద్రాలు తొలగిఎతాయని భక్తుల విశ్వాసం.

సప్తర్షులు తపస్సు చేసిన పవిత్ర ప్రదేశం

ఈ పవిత్ర ప్రదేశంలో ఎల్లప్పుడూ నీటి ప్రవాహం ఉండటం వల్ల సప్త రుషులు ఇక్కడ తపస్సు చేసినట్లు పురాణ గాథలు చెబుతాయి. ఒకప్పుడు ఈ ప్రాంతం దట్టమైన అడవిగా ఉండేది. ఆ సమయంలో సప్తరషులకు ఆంజనేయ స్వామివారు ప్రత్యక్షమై "నేను ఇక్కడే సంచరిస్తూ ఉంటాను, మీరు నిర్భయంగా తపస్సు చేసుకోండి" అని అభయం ఇచ్చినట్లు ఆలయ పురాణం ద్వారా తెలుస్తోంది.

ఎలా చేరుకోవాలి?

హైదరాబాద్ నుంచి పరిగి వెళ్లే మార్గంలో రంగాపుర్ గ్రామానికి సమీపంలో ఈ క్షేత్రం ఉంటుంది. హైదరాబాద్ నుంచి ఈ క్షేత్రానికి చేరుకోవడానికి బస్సు సౌకర్యం ఉంది. దర్శించినంత మాత్రాన్నే భయాందోళనలు, అనారోగ్య సమస్యలు తొలగి, ధైర్యం ఆరోగ్యం, కార్యసిద్ధి, శత్రుజయం కలిగించే ఈ సప్తముఖ ఆంజనేయస్వామి ఆలయాన్ని మనం కూడా దర్శిదాప్రవహిస్తూనే ఉంటుంది. భూగర్భంలో నుంచి పైకి పొంగి పారే ఈ నది మీదనే పవిత్ర పుష్కరిణిని నిర్మించారు. భక్తులు ఈ నదిలో స్నానం చేసి శ్రీ సప్త ముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకొంటారు.

సర్వ రోగ నివారిణిఈ నదిలోని నీరు గంగా జలం వలె పవిత్రమైనది. అందుకే ఈ ం! తరిద్దాం.

జైశ్రీరామ్!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గలి. దీన్ని ఎంతవరకు విది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# యువ మంత్రి నారా లోకేష్ గారికి ఘనస్వాగతం

- జనసంద్రమైన వై జంక్షన్
- చినుకుల్లోనూ తగ్గని అభిమానం
- ప్రతి ఒక్కరితో కరచాలనం చేసిన లోకేష్ గారు
- స్వాగతం పలికిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, ఇన్చార్జ్ మంత్రి వంగలపూడి అనిత గారు, ఎమ్మెల్యే ఆదితి విజయలక్ష్మి గారు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గారు, పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున గారు, ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ ఆరుమిల్లి రాధాకృష్ణ గారు







**విజయనగరం, ఆగస్టు 22**
జిల్లాకు తొలి సారి విచ్చేసిన ఐటీ, విద్య మరియు మానవ వనరుల శాఖ మాత్యులు నారా లోకేష్ గారికి స్థానిక వై జంక్షన్ వద్ద మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు, ఇన్చార్జ్ మంత్రి వంగలపూడి అనిత గారు, ఎమ్మెల్యే ఆదితి విజయలక్ష్మి గారు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు గారు, పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున గారు, ఉత్తరాంధ్ర ఇన్చార్జ్ ఆరుమిల్లి రాధాకృష్ణ గారు ఇతర నాయకులు, అభిమానులతో కలిసి భారీ స్వాగతం పలికారు. స్వాగత ఏర్పాట్లలో భాగంగా కోలాటం, తీన్మార్, కేరళ డప్పు వాయిద్యాలతో పాటు పులి వేషదారులతో కలిసి మంత్రి నారా లోకేష్ గారికి స్వాగతం పలికారు. భారీగా తరలివచ్చిన అభిమానులతో వై జంక్షన్ జనసంద్రంతో కిక్కిరిసిపోయింది. లోకేష్ గారితో కరచాలనం చేయటానికి, సెల్ఫీలు తీయించుకోవటానికి మహిళలు, యువకులు పోటీపడ్డారు. యువకులు సీఎం సీఎం అంటూ నినాదాలు చేయటం ఆశ్చర్యాన్ని కలిగించింది. చినుకులు పడుతూ ఉన్ననూ ప్రతి కార్యకర్త ఆనందంతో మంత్రి నారా లోకేష్ గారి కాన్వాయ్ ను ముందుకు సాగనివ్వలేదు. ఎంతో ఓపికతో లోకేష్ గారు ప్రతి ఒక్కరికి అభివాదం చేస్తూ, కరచాలనం చేసుకుంటూ ముందుకు సాగారు. అత్యధిక స్థాయిలో భారీ అభిమాన, కార్యకర్తల ఆధ్వర్యంలో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జమ్మలమ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులు



**నర్వ ఆగస్టు 22**
మండల పరిధిలోని పాతర్చెడ్ గ్రామం లో చెరువు కట్ట పై వెలసిన జమలమ్మ దేవాలయంలో ఉన్న జములమ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని అగంతకులు ధ్వంసం చేయడం పట్ల స్థానిక ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరుతున్నారు గ్రామంలో అత్యంత ఆరాధ దైవంగా పూజిస్తున్న జమ్ములమ్మ దేవాలయంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోవడం పట్లహిందూ మనోభావాలను దెబ్బతీసే విధంగా చేశారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# బీసీల పట్ల వివక్షత చూపుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

- బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్




**వలిగొండ ఆగస్టు 22**
బీసీల పట్ల వివక్షత చూపుతూ బీసీ కులగనున ఆశాస్త్రీయంగా, అస్పష్టతగా కుల గణన చేసి చేతులు దులుపుకున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి అధ్యక్షతన వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 90 శాతం జనాభా ఉన్న బీసీ జాతికి దక్కాల్సిన వాటా దక్కకుండా ప్రధానమంత్రి మోదీ బీసీలను అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 24న రాష్ట్రవ్యాప్తంగా నిరసన ర్యాలీలు, సెప్టెంబర్ 20న దేశవ్యాప్తంగా ఉన్న బీసీ ప్రతినిధులను రాష్ట్రానికి ఆహ్వానించి ప్లీనరీ నిర్వహించి నవంబర్ లో లక్ష మందితో పార్లమెంటు ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు నాన చర్ల రమేష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు వరికుప్పల మధు,బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు నరేష్ ప్రజాపతి,గూడూరు భాస్కర్ అనంతుల సాయి,పబ్బు స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో విద్యార్థిగా... టీచర్లలో టీచర్ గా...!

వాస్తవ సమస్యలను తెలుసుకునేదిశగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న ప్రయత్నం







**విశాఖ/విజయనగరం:** సాధారణంగా దేశంలో ఎక్కడైనా ఏదైనా స్కూలుకు విద్యాశాఖ మంత్రి వస్తున్నారంటే జిల్లా అధికారి నుంచి మారుమూల టీచర్ వరకు హైఅలర్ట్ అయిపోతుంటారు. వాస్తవ సమస్యలు తెలిసిపోతాయోమోనని అధికారులు నానా హైరానా పడుతుంటారు. కానీ, విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ రూటే సపరేటు. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న లోకేష్... వ్యవస్థలో వాస్తవ సమస్యలను తెలుసుకునేందుకు తన హోదాను పక్కన బెట్టి వారితో మమేకమవుతున్నారు. విద్యార్థుల్లో విద్యార్థిలా, ఉపాధ్యాయుల్లో ఉపాధ్యాయుడిగా మారిపోతూ వారి మనోగతాన్ని తెలుసుకుంటున్నారు. విశాఖజిల్లా భీమిలి నియోజకవర్గం చంద్రంపాలెంలో దివీస్ ఆధ్వరాన ఆధునీకరించిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో రొటీన్ ఉపన్యాసాలకు భిన్నంగా విద్యార్థుల మనసు తెలుసుకునేందుకు మైక్ ఇచ్చి వారి ఆలోచనలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. చిన్న పిల్లాడిలా మారిపోయి వారు వేసిన సరదా ప్రశ్నలకు అంతే ఖుషీగా సమాధానాలిచ్చారు. గతంలో తాను ఈ స్కూలుకు వచ్చినపుడు అక్కడి గ్రౌండ్ మోకాలి లోతులో మునిగి ఉంది. అప్పట్లో విద్యార్థుల మనోగతాన్ని తెలుసుకున్న లోకేష్ దివీస్ సంస్థను ఒప్పించి, అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పించారు. ప్రస్తుతం కార్పొరేట్ స్కూలును తలదన్నే విధంగా అధునాతన తరగతి గదులు, ల్యాబ్ లు, మినరల్ వాటర్ ప్లాంట్, ఆధునాతన ప్లేగ్రౌండ్ ఇక్కడ సమకూరాయి. ప్రస్తుతం అక్కడి సౌకర్యాలతో చిన్నారుల కళ్లలో ఆనందం చూసి మంత్రి లోకేష్ మురిసిపోయారు. ఇదిలావుండగా, విజయనగరం దాసన్న పేట బాలికోన్నత పాఠశాలలో స్కూలు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశానికి హాజరైన లోకేష్... అక్కడ కెమిస్ట్రీ పునశ్చరణ తరగతులు జరుగుతుండగా, ఎటువంటి అవాంతరం కలిగించకుండా ఉపాధ్యాయులతో కలసి కూర్చుని శ్రద్ధగా ఆలకించారు. ఉపాధ్యాయులతో కలసిపోయి వారి సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై ఉన్నతాధికారులతో వ్యక్తి మాట్లాడారు. మంత్రి లోకేష్ ఆచరణాత్మక ఆలోచనా విధానంపై ఉపాధ్యాయులు, టీచర్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి



**తుర్కపల్లి,ఆగస్టు 22**
సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్షాల వైపు ఆకర్షితులై విద్యార్థి యువజన సమస్యలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేశారని అన్నారు. కమ్యూనిస్టులు ఈ దేశంలో ఏకం కావాలని అవసరం ఉందని చెప్పినట ువంటి నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వల్లపు భగవంతు, పకీర నాయక్ పాల్గొన్నారు

# ప్రజా పోరాటాల సూరీడు సురవరం సుధాకర్ రెడ్డి




## - సీపీఐ నేతల ఘన నివాళి

**వనపర్తి: ప్రతినిధి శ్రవణ్ కుమార్, ఆగస్టు 22 (పీపుల్స్ న్యూస్)**
ప్రజా పోరాటాల సూర్యుడు, మాజీ సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని సీపీఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్ అన్నారు. శనివారం సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్‌లో విద్యార్థి నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన సురవరం సుధాకర్ రెడ్డి, అనంతరం ఏఐవైఎఫ్ నాయకుడిగా ఎదిగి కార్మికులు, కర్షకులు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, అనంతరం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. రెండుసార్లు పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన ఆయన జీవితమంతా ప్రజా ఉద్యమాలకే అంకితం చేశారని అన్నారు. దేశవ్యాప్తంగా సీపీఐని బలోపేతం చేసేందుకు గ్రామస్థాయి వరకు వెళ్లి పార్టీ కోసం పనిచేసిన చరిత్ర సురవరం సుధాకర్ రెడ్డిదని పేర్కొన్నారు. కమ్యూనిస్టుగా ఆదర్శ భావాలతో ఆయన సాగించిన నిరాడంబర జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. దేశ, విదేశాల్లో మేధావిగా, గంభీరమైన వక్తగా ఆయన ప్రశంసలు అందుకున్నారని తెలిపారు.

**వలస జిల్లా బతుకులను వెలుగులోకి తెచ్చిన సురవరం**
ఉమ్మడి పాలమూరు జిల్లాలోని వలస బతుకులపై సురవరం సుధాకర్ రెడ్డి అనేక వేదికల్లో గళమెత్తారని నేతలు గుర్తుచేశారు. కరువు ప్రాంతంలో ప్రాజెక్టుల నిర్మాణం అవసరాన్ని నొక్కిచెప్పడమే కాకుండా ప్రభుత్వాల దృష్టికి సమస్యలను తీసుకెళ్లారని అన్నారు. పాలమూరు జిల్లాలో చోటుచేసుకున్న ఆకలి చావులపై రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించేందుకు జిల్లా నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్రలు నిర్వహించారని తెలిపారు. ఆకలి చావులను నివారించేందుకు పార్టీ ఆధ్వర్యంలో అన్నం, అంబలి కేంద్రాల ఏర్పాటుకు కూడా కృషి చేశారని పేర్కొన్నారు.

**వనపర్తి జిల్లాతో ప్రత్యేక అనుబంధం**
వనపర్తి జిల్లాతో సురవరం సుధాకర్ రెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉందని సీపీఐ నేతలు తెలిపారు. ఆయన జాతీయ కమిటీ సభ్యుడిగా ఉన్న సమయంలో వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ హైదరాబాద్ వెళ్లిన సందర్భాల్లో వనపర్తి జిల్లాలో పార్టీ పరిస్థితిపై ఆరా తీసేవారని అన్నారు. జిల్లా కమిటీ అవసరాల కోసం అనారోగ్య సమయంలోనూ తన సొంత డబ్బు నుంచి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించిన గొప్ప మనసున్న నాయకుడని కొనియాడారు. ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ పేదల అభ్యున్నతి, పార్టీ సిద్ధాంతాల కోసం తన జీవితాన్ని ధారపోసిన సురవరం సుధాకర్ రెడ్డి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరామ్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న, సురేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ సభ్యురాలు వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎస్ పి రద్దుకై ఓ పి ఎస్ సాధనకై.

- హలో గజ్వేల్ ఛలో ఎల్బీ స్టేడియం
- గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు వెలుగు నరేందర్



**గజ్వేల్ ఆగష్టు 22**
సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలనే ప్రధాన డిమాండ్ తో (టీఎస్ సి పి ఎస్ఈయు) ఆద్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ లో ఉన్న ఎల్ బి స్టేడియంలో జరిగే చలో హైదరాబాద్ భారీ బహిరంగ సభను ఆదివారం గజ్వేల్ డివిజన్ లో ఉన్న సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులశీదరు విజయవంతం చేయాలని గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు వెలుగు నరేందర్ కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నరేందర్ మాట్లాడుతూ ఈ సీపీఎస్ భూతం వలన ఉద్యోగి పదవి విరమణ అనంతరం ఎదురయ్యే ఆర్థిక భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. పాత పెన్షన్ విధానంతో ఆర్థిక, సామాజిక భద్రత ఉందని, పాత పెన్షన్ విధానం అమలు అయ్యేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి సిపీస్ ఉద్యోగి ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని కోరారు. గజ్వేల్ లోని ఐఓసి గ్రౌండ్ నుండి మధ్యాహ్నం ఒంటి గంటకు హైదరాబాద్ కు బస్సులు బయలుదేరుతాయని, తప్పకుండా అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొనాలని కోరారు.

# స్వచ్ఛతకు ప్రతి అడుగు.. ఆరోగ్యాంధ్రకు ముందడుగు

- సమష్టి భాగస్వామ్యమే స్వచ్ఛాంధ్రకు బలమైన పునాది
- ప్రతిఒక్కరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి
- పరిశుభ్రమైన పరిసరాలతోనే మన ఆరోగ్యకరమైన భవిష్యత్తు
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ






**జి.కొండూరు, ఆగస్టు 22, 2026**

జిల్లాలో గ్రామగ్రామాన స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విస్తృతంగా నిర్వహిస్తున్నామని.. ఇవి మంచి ఫలితాలు ఇస్తున్నాయని, మనం స్వచ్ఛతవైపు వేసే ప్రతి అడుగు ఆరోగ్యాంధ్రకు ముందడుగు అని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. శనివారం జి.కొండూరులోని కమ్యూనిటీ హాల్ వద్ద జిల్లా పంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీరాజ్ శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. భారత సుప్రీంకోర్టు ఆదేశాలు-ఘన వ్యర్థాల నిర్వహణ మన బాధ్యత, మన కర్తవ్యం అనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా భావించి ఆచరణలో పెట్టినప్పుడే శాశ్వతమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. మన నుంచి, మన కుటుంబం నుంచి, మన గ్రామం నుంచి స్వచ్ఛతకు సంబంధించిన మంచి అలవాట్లు కొనసాగాలని పేర్కొన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉంటూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమి, నీరు, వాయు కాలుష్యానికి కారణమవుతున్న నేపథ్యంలో ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం ప్రతిఒక్కరి సామాజిక బాధ్యతగా గుర్తించాలని తెలిపారు. పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన జీవనానికి పునాది అని.. మనం ఈరోజు తీసుకునే చిన్నచిన్న జాగ్రత్తలే రేపటి తరాలకు ఆరోగ్యకరమైన, పర్యావరణహిత భవిష్యత్తును అందిస్తాయని పేర్కొన్నారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలు కూడా విజయవంతంగా నడుస్తున్నాయని.. మార్పు కోసం ఎదురు చూడకుండా.. మార్పును మన నుంచే ప్రారంభిద్దామని, మన ఇల్లు స్వచ్ఛంగా ఉంటే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుంది.. మన గ్రామం స్వచ్ఛంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది.. మన జిల్లా స్వచ్ఛంగా ఉంటే ఆరోగ్య ఆంధ్ర లక్ష్యం నెరవేరుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛతే దైవత్వానికి ప్రతిరూపమన్న మహాత్మా గాంధీ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా నేను.. నా పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కొంత సమయాన్ని కేటాయిస్తానని.. నా తోటివారికి కూడా స్వచ్ఛతపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని.. నా రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రగా తీర్చిదిద్దేందుకు నా వంతు కృషిచేస్తానంటూ కలెక్టర్ లక్ష్మీశ ప్రతిజ్ఞ చేయించారు. గ్రామంలోని గ్రీన్ అంబాసిడర్ల సేవలను గుర్తుచేసుకుంటూ వారిని సత్కరించారు. అదేవిధంగా తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి ఇస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను కూడా సత్కరించారు. కార్యక్రమంలో డీపీవో టి.సీతామహాలక్ష్మి, జి.కొండూరు మండల పరిషత్ అధ్యక్షులు వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, జి.కొండూరు ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, జి.కొండూరు తహసిల్దార్ డి.రిబ్కా రాణి తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ భూమికి రెవెన్యూ అధికారుల సర్వే ప్రక్రియ ప్రారంభం:



**చిట్యాల, ఆగస్టు 22**

నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని భువనగిరి రోడ్డులో ఉన్న టీటీడీ కళ్యాణ మండపం భూమి వ్యవహారంపై రెవెన్యూ అధికారులు శనివారం సర్వే ప్రక్రియను ప్రారంభించారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. చిట్యాల పట్టణంలోని 649 సర్వే నంబర్‌లో టీటీడీకి సంబంధించిన ఎకరం 12 గుంటల భూమి ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ భూమికి సంబంధించిన హద్దులను పూర్తిస్థాయిలో నిర్ధారించేందుకు శాస్త్రీయ పద్ధతిలో సర్వే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సర్వే అనంతరం భూమి యొక్క వాస్తవ విస్తీర్ణం, హద్దులను స్పష్టంగా గుర్తించి, వాటిని రికార్డుల్లో నమోదు చేయడంతో పాటు హద్దులను పటిష్టంగా ఏర్పాటు చేయనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. టీటీడీ కళ్యాణ మండపం భూమి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఈ సర్వేకు ప్రాధాన్యత ఏర్పడింది.

## రాజపేటలో సురవరం ప్రథమ వర్ధంతి వేడుకలు



**రాజాపేట ఆగస్టు 22**

రాజపేట మండలంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి శనివారం రాజపేటలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నిర్వహించారు. సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు దీని సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం మాట్లాడుతూ సురవర సుధాకర్ రెడ్డి పార్లమెంటులో పేదల కోసం ఎన్నో చట్టాలు చేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం ఆమోదించుటలో కీలకపాత్ర పోషించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఎంపీ నిధులతో కమ్యూనిటీ ఆల్ ఇచ్చారని అన్నారు గ్రామాల్లో మౌలిక వసతులు ఎంపీ నిధుల నుండి ఇచ్చారని అన్నారు. నిరంతరం పేద ప్రజల గురించి ఆలోచించే గొప్ప నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు ఇంజ హేమలత సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి మూలపోచయ్య గన్నమల్ల రాజయ్య రాములు సిద్ధులు శీను మంగ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్ నోటీసులకు కంగారుపడొద్దు..

- అత్యంత పారదర్శక విచారణతో పరిష్కారం
- ఓటుహక్కు పరిరక్షణ కోసమే సమగ్ర ప్రక్రియ
- దోష రహిత ఓటర్ల జాబితా రూపకల్పనలో ప్రతిఒక్కరూ భాగస్వాములుకండి
- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, ఆగస్టు 22, 2026**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా జారీచేస్తున్న నోటీసులపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి నోటీసుకు సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో పరిశీలించి, విచారించి, అర్హత ఉన్న ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో కలెక్టర్ లక్ష్మీశ సమావేశం నిర్వహించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నోటీసు రావడం అంటే ఓటు హక్కు తొలగించినట్లు కాదని.. నోటీసు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా తమ వద్ద ఉన్న ఆధారాలు, సంబంధిత పత్రాలను సమర్పించి తమ అభ్యంతరాలను తెలియజేయవచ్చన్నారు. ప్రతి కేసును నిష్పక్షపాతంగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈఆర్‌వో స్థాయిలోనూ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి సందేహాలను నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాను దోష రహితంగా, కచ్చితత్వంతో రూపొందించడమే లక్ష్యంగా జరుగుతున్న ప్రక్రియలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇప్పటివరకు 1,85,718 నోటీసుల పంపిణీ జరిగిందని.. వీటిలో 32,996 మందికి విచారణ నిర్వహించడం జరిగిందన్నారు. 69,717 మందికి విచారణ షెడ్యూలు గడువు ముగియగా విచారణ కోసం రీషెడ్యూల్ చేయాల్సి ఉందన్నారు. ఈ నెల 22వ తేదీతో పాటు పాటు 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎవరికి ఏ సందేహమున్నా క్షేత్రస్థాయిలో బీఎల్‌వోలు సహాయసహకారాలకు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు. కొత్తగా ఓటు నమోదుకు వీలుకల్పించే ఫారం-6తో పాటు ఫారం-7, ఫారం-8లు కూడా వారి వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని.. అర్హులైన ప్రతిఒక్కరూ కొత్తగా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహంతో పాటు వై.రామయ్య (తెదేపా), పి.గోవింద (భాజపా), టి.హరికృష్ణ (ఏఏపీ), బి.మురళీకృష్ణ (ఐఎన్‌సీ), డీవీ కృష్ణ (సీపీఎం) తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో భరోసా



**రాజాపేట,ఆగస్టు 22**

రాజపేట మండలం లోని చల్లూరు గ్రామంలో ఇటీవల మరణించిన బడే నాగరాజు,కోట కిష్టయ్య వారి కుటుంబాలన్ని గ్రామ శాఖ అధ్యక్షులు శాగ నవీన్ యూత్ అధ్యక్షులు నంగునూరు మనీ ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఆదేశాల మేరకు బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత సహకారంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాల నరసయ్య, ఉప సర్పంచ్ బొంత సుధాకర్. పి ఎ సి ఎస్ డైరెక్టర్ చెట్కూరి గౌరయ్య , 4వ వార్డు మెంబర్ సొల్లేటి స్వామి కవిత,బడే ఎల్లయ్య, మునిగగడప కనకయ్య,బొడ్డు సురేష్, బడే రామచంద్రం, పెంట శ్రీహరి, మీస కృష్ణ , గ్యార రాములు, పల్లెపాటి నవీన్ , బొడ్డు కుమార్ ఎస్ కే .ఖాసిం,బడే మదరీ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం



**రాజాపేట ఆగస్టు 22 :** రాజాపేట మండలం బేగంపేటలో ఇటీవల మరణించిన అంగన్వాడి ఆయా నాగారం దుంపల కిష్టమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం ను శనివారం గ్రామ సర్పంచ్ ఇండ్ల అనుశా సుమన్ ఉప సర్పంచ్ బద్దం మధుసూదన్ రెడ్డి లు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్ చిగుళ్ల గణేష్, అనిత, సుభాషిని, సంధ్య, రవి రాములు కిరణ్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి బాలబాలికల కోసం వన్ డే ఓపెన్ చెస్ టోర్నమెంట్






**విజయవాడ, ఆగస్టు 22, 2026**

రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ అమరావతి ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ జిల్లా యంత్రాంగం సహకారంతో పాఠశాల స్థాయి బాలబాలికల కోసం వన్ డే ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ చెస్ టోర్నమెంట్ 23.08.2026 ఆదివారం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య కాన్ఫరెన్స్ హాల్లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన బాలబాలికలు ఉదయం 9.00 గంటలలోపు నేరుగా వచ్చి వాక్-ఇన్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. లేదా రోటరీ గ్రేటర్ అమరావతి ప్రతినిధి డా. రామ్ -- 9393573414ను సంప్రదించి ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అన్ని పాఠశాలల విద్యార్థులు, చెస్ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో పాల్గొని టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని చార్టర్ ప్రెసిడెంట్ డా. కొడాలి వల్లి కోరారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ లక్ష్మీశ శనివారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ , రోటరీ గ్రేటర్ అమరావతి ఫౌండర్ డా. సీహెచ్ రామ్‌చంద్, చెస్ కోచ్ కె.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రీసా-గాయత్రి జోడీకి చారిత్రక కాంస్యం!



ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్లు ట్రీసా జాలీ, గాయత్రి గోపీచంద్ జోడీ అద్భుత ప్రదర్శనతో కాంస్య పతకం కైవసం చేసుకుంది. మహిళల డబుల్స్ సెమీఫైనల్లో ప్రపంచ నంబర్ వన్ చైనా ద్వయం లియు షెంగ్ షు, టాన్ నింగ్ చేతిలో పోరాడి ఓటమి పాలైనా, టోర్నీలో సగర్వంగా కాంస్యంతో సరిపెట్టుకుంది. గంటా 11 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన ఈ సెమీస్ పోరులో భారత జోడీ 21-18, 13-21, 8-21 తేడాతో పరాజయం చవిచూసింది. ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో ఈ యువ ద్వయానికి ఇదే తొలి పతకం కావడం విశేషం. ముఖ్యంగా 2011లో గుత్తా జ్వాలా, అశ్విని పొన్నప్ప జోడీ లండన్‌లో కాంస్యం సాధించిన తర్వాత, మళ్లీ మహిళల డబుల్స్‌లో భారత్‌కు పతకం రావడం ఇదే తొలిసారి. అన్‌సీడెడ్‌గా బరిలోకి దిగిన ఈ జంట టోర్నీ ఆసాంతం అద్భుత ఆటతీరు కనబరిచి క్రీడాభిమానుల మన్ననలు పొందింది. సెమీస్ పోరులో భారత జంట ఉత్సాహంగా మ్యాచ్ ప్రారంభించింది. ఆరంభంలోనే 7-2 ఆధిక్యంలోకి వెళ్లినా, చైనా జోడీ పుంజుకుని విరామానికి 11-7 ఆధిక్యం సాధించింది. ఆ తర్వాత ట్రీసా, గాయత్రి అద్భుతంగా ఆడి స్కోరును 12-12 వద్ద సమం చేశారు. సుదీర్ఘ ర్యాలీలతో పాటు క్రాస్ కోర్ట్ షాట్లతో చెలరేగి తొలి గేమ్‌ను 21-18తో కైవసం చేసుకున్నారు. కానీ రెండో గేమ్‌లో చైనా జంట వ్యూహం మార్చింది. భారత జోడీ అనవసర తప్పిదాలు చేయడంతో పాటు నెట్ వద్ద తడబడటంతో చైనా ఆధిపత్యం ప్రదర్శించింది. కంటిన్యూగా పాయింట్లు సాధిస్తూ 21-13తో రెండో గేమ్‌ను గెలుచుకుంది. ఇక కీలకమైన మూడో గేమ్‌లో చైనా జోడీ పూర్తి స్థాయి ఆధిపత్యం చెలాయించింది. ఆరంభంలో 2-2 తో స్కోరు సమంగా ఉన్నా, ఆ తర్వాత చైనా క్రీడాకారిణులు ఆట వేగాన్ని పెంచారు. ట్రీసాను టార్గెట్ చేస్తూ వరుస పాయింట్లు రాబట్టి విరామ సమయానికి 11-5 తో భారీ ఆధిక్యంలోకి దూసుకెళ్లారు. తొలి గేమ్‌లో చూపించిన దూకుడును భారత జోడీ పునరావృతం చేయలేకపోయింది. వరుసగా చేసిన తప్పులు చైనాకు కలిసొచ్చాయి. చివరకు ఏ దశలోనూ కోలుకోలేకపోయిన ట్రీసా, గాయత్రి జంట 8-21 తో మూడో గేమ్‌ను చేజార్చుకుంది. ఓడినా కాంస్య పతకంతో ఈ జోడీ చరిత్ర సృష్టించింది.

# బౌలింగ్ కూర్పుపై టీమ్ మేనేజ్మెంట్ కసరత్తు



శ్రీలంకతో కొలంబోలోని సింహలీస్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరగనున్న రెండో టెస్ట్ మ్యాచ్ కోసం టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ ఎంపికపై తీవ్ర కసరత్తు జరుగుతోంది. రిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ స్థానంలో ఆఫ్ స్పిన్నర్ సారాంశ్ జైన్‌ను తీసుకోవాలా వద్దా అనే నిర్ణయం పూర్తిగా పిచ్ స్వభావంపైనే ఆధారపడి ఉంటుందని శ్రీలంక మాజీ క్రికెటర్ రస్సెల్ ఆర్నాల్డ్ వ్యాఖ్యానించాడు. గాలే వేదికగా జరిగిన మొదటి టెస్టులో ఇండియా 165 రన్స్ తేడాతో ఘన విజయం సాధించి సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో కుల్దీప్ కేవలం ఒక వికెట్ మాత్రమే దక్కించుకున్నాడు. కుల్దీప్ స్థానంలో జట్టులోకి వస్తే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 181 వికెట్లు, 2,223 రన్స్ చేసిన ఇండోర్ ఆల్‌రౌండర్ సారాంశ్ జైన్‌కు ఇది డెబ్యూ మ్యాచ్ అవుతుండటం విశేషం.శ్రీలంక జట్టులో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు రాణిస్తున్న నేపథ్యంలో ఆఫ్ స్పిన్నర్‌ను తీసుకోవడం లాజిక్కే అయినా, ప్రాక్టీస్ సెషన్ తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని ఆర్నాల్డ్ తెలిపాడు. పిచ్ పొడిగా ఉండి ఆది నుంచే టర్న్ అయ్యే అవకాశం ఉంటే సారాంశ్ జైన్ బెస్ట్ ఆప్షన్ అవుతాడని వ్యాఖ్యానించాడు. ఒకవేళ పిచ్ ఫ్లాట్‌గా ఉండి ఆట సాగుతున్న కొద్దీ నెమ్మదిస్తే మాత్రం ప్రత్యర్థిని బోల్తా కొట్టించడానికి కుల్దీప్ యాదవ్ నైపుణ్యం అవసరమని తెలిపాడు. మరోవైపు శ్రీలంక జట్టు టాప్ ఆర్డర్ వైఫల్యాలతో కొట్టుమిట్టాడుతోంది. గాలే టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో 90 పరుగులకే 5 వికెట్లు, రెండో ఇన్నింగ్స్‌లో 47 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి లంక చేతులెత్తేసింది. పాథుమ్ నిస్సాంక, కుసాల్ మెండిస్ గాయాలతో దూరం కాగా, దినేష్ చండిమల్ సైతం కంకషన్ కారణంగా కొలంబో మ్యాచ్‌కు అందుబాటులో ఉండటం లేదని సమాచారం. టెస్ట్ ఆడే అన్ని దేశాల్లో శ్రీలంక ఓపెనింగ్ భాగస్వామ్యాలు అత్యంత పేలవంగా ఉన్నాయని ఆర్నాల్డ్ గుర్తు చేశాడు. కొత్త బంతి గట్టిగా ఉన్నప్పుడు అనవసర దూకుడు ప్రదర్శించి వికెట్లు సమర్పించుకున్నారని, కామిందు మెండిస్ లాంటి అనుభవజ్ఞుడు కూడా అదే తప్పు చేశాడని నిట్టూర్చాడు. బంతి పాతబడే వరకు క్రీజులో నిలబడితే బ్యాటింగ్‌కు అనుకూలంగా మారుతుందని గుర్తు చేశాడు. కొలంబో మ్యాచ్ కోసం శ్రీలంక జట్టులోనూ మార్పులు ఉండవచ్చని ఆర్నాల్డ్ వ్యాఖ్యానించాడు. ఫాస్ట్ బౌలర్ లాహిరు కుమారను పక్కన పెట్టి ఆఫ్ స్పిన్నర్ రమేష్ మెండిస్‌ను తుది జట్టులోకి తీసుకునే చాన్స్ ఉందని పేర్కొన్నాడు. ఇద్దరు స్పిన్నర్లు చిన్న స్పెల్స్ వేస్తే మరింత తాజాగా, శక్తితో బౌలింగ్ చేయగలుగుతారని ఆర్నాల్డ్ తెలిపాడు. బ్యాటర్లను గాల్లోనే బోల్తా కొట్టించాలంటే పూర్తి ఫిట్‌నెస్‌తో బౌలింగ్ చేయాల్సి ఉంటుందని పేర్కొన్నాడు. ఇక రెండో టెస్టు ఆదివారం నుంచి కొలంబో వేదికగా ప్రారంభం కానుంది.

# గాలే తరహాలోనే సమతుల్య పిచ్ సిద్ధం!



ఇండియన్ బ్యాటర్ల స్పిన్ బలహీనతను టార్గెట్ చేస్తూ డస్ట్‌బౌల్ పిచ్ రెడీ చేయాలన్న ఆలోచన ఉన్నప్పటికీ, కొలంబోలోని సింహలీస్ స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగే రెండో టెస్టుకు గాలే తరహా బ్యాలెన్స్‌డ్ ట్రాక్ సిద్ధం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయని సమాచారం. తొలి టెస్టులో ఇండియా 165 రన్స్ తేడాతో ఘన విజయం సాధించి, సిరీస్ లో 1-0తో ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో ఐదు రోజుల పాటు పిచ్ సహజ సిద్ధమైన మార్పులతో బ్యాటర్లు, బౌలర్లకు సమాన అవకాశాలు ఇచ్చిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆగస్టు 23 నుంచి ప్రారంభమయ్యే రెండో టెస్టుకు మితిమీరిన స్పిన్ పిచ్ తయారు చేస్తే అది లంక జట్టుకే రివర్స్ అయ్యే ప్రమాదం ఉందని శ్రీలంక క్రికెట్ బోర్డు అనుమానిస్తోంది. దినేష్ చండిమల్, కుసాల్ మెండిస్, పాథుమ్ నిస్సాంక లాంటి సీనియర్ల గైర్హాజరీలో యువ బ్యాటర్లకు అవకాశం ఇవ్వడానికి గాలే తరహా సమతుల్య పిచ్ సరైనదని లంక బోర్డు వర్గాలు భావిస్తున్నాయి. 1999 నుంచి 2009 మధ్య కాలంలో ఈ వేదికపై శ్రీలంక ఆడిన 12 టెస్టుల్లో ఆరు విజయాలు సాధించి మిగిలినవి డ్రా చేసుకుని చక్కని ప్రతిభ కనబర్చింది.. కుమార్ సంగక్కర, మహేల జయవర్ధనే భారీ స్కోర్లు సాధించగా, దిగ్గజ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ ప్రత్యర్థులను ముప్పు తిప్పలు పెట్టేవాడు. సీనియర్ ఆటగాళ్లు రిటైర్ అయ్యాక ఇక్కడి పిచ్ స్వభావం పూర్తిగా మారిపోయిందని నిపుణులు గుర్తు చేస్తున్నారు. తర్వాతి దశాబ్దంలో లంక ఇక్కడ ఆడిన ఏడు టెస్టుల్లో మూడింట్లో మాత్రమే గెలిచి, నాలుగింట్లో ఘోర పరాజయం పాలైంది.

రెండు సార్లు ఇండియా, పాకిస్తాన్ జట్లకు 400 కంటే ఎక్కువ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సమర్పించుకుని, ఓటమి పాలైంది. సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్ లాంటి జట్లపై మాత్రమే లంక ఇక్కడ విజయాలు సాధించింది. సీనియర్ల శకం ముగిసిన తర్వాత ఇండియా, ఇంగ్లాండ్, పాకిస్తాన్ జట్లు ఇక్కడ సులభంగా ఆధిపత్యం కనబర్చాయి. రాబోయే రెండో టెస్టులో కూడా ఇదే సీన్ రిపీట్ అయ్యే ఛాన్స్ ఉందని నిపుణు లు జోస్యం చెబుతున్నారు. తొలుత బ్యాటింగ్ చేసే జట్టు మ్యాచ్ పై పట్టు సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది.

సిరీస్ డ్రా చేయాలనే పట్టుదలతో ఉన్న ఆతిథ్య జట్టు పిచ్ రూపకల్పనలో ఏ నిర్ణయం తీసుకుంటుందో అనేది ఆసక్తికరంగా మారింది. ఇక ఈ మ్యాచ్ లో గెలిస్తే సిరీస్ సొంతం చేసుకోవడంతోపాటు, డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో మరింత ముందుకు పోతుంది టీమిండియా.

# నష్టాలతో బంగ్లా బీపీఎల్ రద్దు!!



ఇండియాతో స్వదేశంలో జరగాల్సిన కీలక ద్వైపాక్షిక సిరీస్ తేదీలు మారే అవకాశం ఉందని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చీఫ్ తమీమ్ ఇక్బాల్ పేర్కొన్నాడు. బీసీబీ తన వార్షిక క్యాలెండర్‌ను పునర్వ్యవస్థీకరిస్తుండటంతో ఈ పరిస్థితి తలెత్తిందని తెలుస్తోంది. షేర్-ఎ-బంగ్లా నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 9 వరకు అండర్-17, అండర్-19, అండర్-23 విభాగాల ఆటగాళ్లతో గేమ్ డెవలప్‌మెంట్ టోర్నమెంట్‌ను బీసీబీ జరుపనుంది. ఇండియాతో సిరీస్ షెడ్యూల్ ఖరారైన తర్వాతే మిర్పూర్ లేదా బసుంధర గ్రౌండ్‌లో వేదికలను సర్దుబాటు చేస్తామని పేర్కొన్నాడు. ఢిల్లీ వేదికగా సెప్టెంబర్ 13 నుంచి 17 వరకు ఆఫ్ఘనిస్తాన్‌తో ఇండియా మూడు టీ20ల సిరీస్ ఆడాల్సి ఉండటంతో సెప్టెంబర్ విండోలో ఇండియా-బంగ్లా సిరీస్ దాదాపు అసాధ్యమని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈ టూర్ ఖరారైతే బంగ్లాకు కనకవర్షం కురుస్తుందని, అందుకే టూర్ పై గంపెడాశలు పెట్టుకుందని నిపుణులు పేర్కొంటున్నారు. అవినీతి ఆరోపణలు, వివాదాల్లో చిక్కుకున్న బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ ఈ ఏడాది నిర్వహించకపోవచ్చని తమీమ్ పేర్కొన్నాడు. గత రెండు సీజన్లలో బీపీఎల్ కారణంగా బీసీబీ దాదాపు 40 కోట్ల బంగ్లాదేశ్ టాకా (రూ. 31 కోట్లు) నష్టపోయిందని తెలిపాడు. సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యే వరకు ప్రతీ ఏటా టోర్నీని నిర్వహించడం ముఖ్యం కాదని, అవసరమైతే సరైన ఫార్ములా కోసం ఒకటి లేదా రెండేళ్లు సమయం తీసుకుంటామని వెల్లడించాడు. ఫ్రాంచైజీలతో సంప్రదింపులు మొదలయ్యాయని, డిఫాల్టర్ల సమస్యలు, చెల్లింపులు, బ్యాంక్ గ్యారెంటీలను పరిష్కరించిన తర్వాతే టోర్నీని లాభదాయక మార్గంలోకి తెచ్చి నిర్వహిస్తామని పేర్కొన్నాడు.వచ్చే ఏడాది ఏప్రిల్-మే నాటికి ఫ్రాంచైజీలను సిద్ధం చేయాలని బోర్డు ప్రణాళికగా ఉంది. ఎవరైనా తప్పుకుంటే ప్రత్యామ్నా యాన్ని చూసేందుకు తగిన సమయం అవసరమని, దేశవాళీ క్యాలెండర్ పనుల్లో 60-70 శాతం పూర్తయిందని తమీమ్ పేర్కొన్నాడు. లీగ్ రద్దయితే క్రికెటర్లకు ఆర్థిక నష్టం వాటిల్లుతుందని తనకు తెలుసని, బోర్డు భవిష్యత్తు కోసమే ఈ కఠిన నిర్ణయా లు తీసుకుంటున్నట్లు ఆటగాళ్లకు వ్యక్తిగతంగా వివరిస్తున్నానని తెలిపాడు. సరైన మార్పులతో రాబోయే రోజుల్లో కొత్త రూపంలో ముందుకొస్తామని బోర్డు ఆలోచనగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్ సందర్భంగా భారత్‌తో సంబంధాలు తెంచుకుని, టోర్నీని బహిష్కిం చిన బంగ్లాకు.. ఇప్పుడు బుద్ధి వచ్చిందని, ఇండియా విలువ తెలిసి వచ్చిందని భారత ఫ్యాన్స్ భావిస్తున్నారు.

# సిరీస్ పట్టేస్తారా?

- 2-0 విజయంపై భారత్ గురి
- సమంపై ఆతిథ్య శ్రీలంక ఆశలు
- నేటి నుంచి భారత్, శ్రీలంక రెండో టెస్టు
- ఉదయం 10 నుంచి సోనీస్పోర్ట్స్‌లో...




**కొలంబో:** స్పిన్ సవాల్‌ను ఎదుర్కోవటంలో శుభ్‌మన్ సేన సఫలం అవుతుందా? అనే అనుమానాలతో మొదలైన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో.. గాలె టెస్టులో విజయంతో ఆ అనుమానాలకు భారత్ గట్టి సమాధానమే ఇచ్చింది. స్పిన్‌ను సమర్థవంతంగా ఆడటంతో పాటు స్పిన్‌తో ప్రత్యర్థిని మాయ చేయటంలో భారత్ విజయవంతమైంది. ఆరంభంలో పేస్, ఆఖర్లో స్పిన్‌కు సహకరించే కొలంబోలో భారత్, శ్రీలంక నేటి నుంచి రెండో టెస్టులో ఢీకొట్టనున్నాయి. స్పిన్నర్ల మాయాజాలంపై ఆతిథ్య లంకేయులు ఆశలు పెట్టుకోగా.. భారత్ సమిష్టి ప్రదర్శన పునరావృతం చేయాలనే ఆలోచనతో బరిలోకి దిగుతోంది. **కుల్‌దీప్‌కు అగ్ని పరీక్ష** చైనామన్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ కెరీర్‌లో అగ్ని పరీక్ష ఎదుర్కొంటున్నాడు. గాలె టెస్టులో భారత స్పిన్ త్రయం మాయ చేసినా.. ముగ్గురు స్పిన్నర్లలో అంచనాలను అందుకోలేని స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ ఒక్కడే. ఒక్క వికెట్ మాత్రమే పడగొట్టిన కుల్‌దీప్ యాదవ్ మ్యాచ్లో బ్యాటర్లపై ఒత్తిడి పెంచలేదు. యువ స్పిన్నర్ మానవ్ సుతార్ వికెట్ల జాతర సాగించగా, సీనియర్ స్పిన్నర్ రవీంద్ర జడేజా ఆశించిన మేరకు రాణించాడు. దీంతో తుది జట్టులో కుల్‌దీప్ యాదవ్ చోటు ప్రశ్నార్థకంగా మారింది. రెండో టెస్టుకు కుల్‌దీప్‌ను కొనసాగిస్తారా? లేదా? అనేది తేలాల్సి ఉంది. కుల్‌దీప్ యాదవ్ ఫామ్ కోల్పోయాడా? జట్టు మేనేజ్‌మెంట్ అతడికి సరైన భరోసా ఇవ్వటం లేదా? అనేది చర్చనీయాంశంగా మారింది. తొలి టెస్టులో భారత్ సమిష్టిగా రాణించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఒక్కడే బ్యాటింగ్ ఆర్డర్‌లో నిరాశపరిచాడు. కెఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్ మెప్పించగా.. దేవదత్ పడిక్కల్ అదరగొట్టాడు. రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్‌లు కీలక అర్థ సెంచరీలు సాధించారు. బ్యాటర్లు ఇదే జోరు కొలంబోలోనూ కొనసాగిస్తే భారత్‌కు తిరుగుండదు. వికెట్ల వేట ప్రధానంగా స్పిన్నర్లు చూసుకోగా.. పేసర్లు మహ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణలు చక్కటి సహకారం అందించారు. తొలి టెస్టులో ఆల్‌రౌండ్ షో చూపించిన భారత్ నేడు కొలంబోలో విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. **సమం చేయాలని..** తొలి టెస్టులో ఓడినా, ఆతిథ్య జట్టు మరీ తీసికట్టుగా ఆడలేదు. సోనల్ దినుశ బ్యాట్‌తో గొప్పగా రాణించాడు. నిరోషన్ డిక్వెలా, ధనంజయ డిసిల్వలు అర్థ సెంచరీలతో మెరిశారు. ఈ ముగ్గురికి బ్యాటింగ్ లైనప్‌లో కామిందు మెండిస్, లహిరు ఉదార సహకారం దక్కితే పరుగుల వేటలో కష్టాలు ఉండవు. కానీ బౌలింగ్ విభాగంలో స్పిన్నర్లు పూర్తిగా తేలిపోయారు. కేశర నువాంత, ప్రభాత్ జయసూర్య భారత్‌ను ఇరకాటంలో పెడతారనే అంచనాలు తలకిందులయ్యాయి. ఈ ఇద్దరిని భారత బ్యాటర్లు అలవోకగా ఆడారు. పేసర్లు ఫెర్నాండో, కుమార సైతం ప్రభావం చూపించలేదు. బ్యాట్‌తో శ్రీలంక మెరుగ్గానే కనిపిస్తున్నా.. టెస్టుల్లో విజయానికి బౌలర్లు 20 వికెట్లు పడగొట్టాలి. ఇక్కడే ఆతిథ్య శ్రీలంక బలహీనంగా కనిపిస్తోంది.




చిరు పుట్టిన రోజు కానుక.

# మెగా అభిమానులకు 'కాకా' ట్రీట్!

మెగాస్టార్ చిరంజీవి తన పుట్టినరోజు (ఆగస్ట్ 22) సందర్భంగా అభిమానులకు అదిరిపోయే కానుక ఇచ్చారు. ఆయన కథానాయకుడిగా, టాలెంటెడ్ డైరెక్టర్ బాబీ కొల్లి దర్శకత్వంలో రూపొందుతున్న 'మెగా 158' చిత్రానికి సంబంధించిన టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు 'కాకా' అనే పేరును ఖరారు చేస్తూ, ఒక పవర్‌ఫుల్ టైటిల్ గ్లింప్స్ వీడియోను విడుదల చేశారు. ఈ ప్రకటనతో మెగా అభిమానుల సంబరాలు అంబరాన్నంటాయి.ఈ చిత్రంలో చిరంజీవి 'సత్యం' అనే మధ్యతరగతి వ్యక్తి పాత్రలో కనిపించనున్నారు. అయితే, టైటిల్ గ్లింప్స్‌లో ఆయనను యంగ్ అండ్ స్టైలిష్ లుక్‌లో, గన్స్ పేలుస్తూ మాస్ అవతార్‌లో చూపించారు. దీంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ చిత్రాన్ని 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. గతంలో 'వాల్తేరు వీరయ్య'తో సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించిన ఈ కాంబినేషన్, మరోసారి అదే పండగకు రానుండటం విశేషం.'వాల్తేరు వీరయ్య' విజయం తర్వాత చిరంజీవి-బాబీ కలయికలో వస్తున్న సినిమా కావడంతో 'కాకా'పై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో హై-వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను కట్టిపడేస్తాయని చిత్ర వర్గాలు చెబుతున్నాయి. ప్రముఖ స్టంట్ మాస్టర్లు రామ్-లక్ష్మణ్ నేతృత్వంలో చిత్రీకరించిన ఒక భారీ ఫైట్ ఎపిసోడ్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సమాచారం. ఈ యాక్షన్ సన్నివేశాల్లో చిరంజీవి ఎంతో అంకితభావంతో, డూప్ లేకుండా రిస్కీ స్టంట్స్ చేశారని తెలుస్తోంది. మునుపెన్నడూ చూడని రీతిలో చిరంజీవి ఈ ఫైట్‌లో కనిపిస్తారని టాక్.ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత వెంకట్ కె. నారాయణ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ చిత్రాలు నిర్మిస్తున్న ఈ సంస్థకు తెలుగులో ఇదే తొలి సినిమా. ఈ సినిమాలో నివేదా పేతురాజ్, మలయాళ నటి అనశ్వర రాజన్ కీలక పాత్రలు పోషిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు.




# రవితేజ 'ఇరుముడి' జోరు.. అదనపు స్క్రీన్లు, షోలు

మాస్ మహారాజా రవితేజ నటించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తుండటంతో, తెలుగు రాష్ట్రాల్లో అదనపు షోలను, మరిన్ని థియేటర్లను జోడిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. సినిమాకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు మేకర్స్ తెలిపారు.ప్రముఖ దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటూ మంచి వసూళ్లను సాధిస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కొత్త థియేటర్లను జోడించడంతో పాటు, ఉన్న థియేటర్లలోనూ అదనపు ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు చిత్ర యూనిట్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది.'రవన్న బాక్సాఫీస్ దండయాత్ర' కొనసాగుతోందని చిత్రబృందం ప్రచార చిత్రాల ద్వారా పేర్కొంటోంది. ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం అదనపు ఆకర్షణగా నిలిచింది. టీ-సిరీస్ ఫిలిమ్స్ సమర్పణలో విడుదలైన 'ఇరుముడి', రవితేజ అభిమానులను, మాస్ సినీ ప్రియులను అలరిస్తూ థియేటర్లలో విజయవంతంగా తన ప్రదర్శనను కొనసాగిస్తోంది.

# 'అల బొలెలో' సాంగ్ పూర్ణ స్టెప్పులు అదుర్స్!

సూపర్‌స్టార్ రజినీకాంత్ హీరోగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజాగా, చిత్ర నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్ ఈ సినిమా నుంచి తొలి పాట 'అల బొలెలో'ను శుక్రవారం విడుదల చేసి అభిమానులకు పండగలాంటి వార్త చెప్పింది.
యువ సంగీత సంచలనం అనిరుధ్ రవిచందర్ స్వరపరిచిన ఈ ఫుట్ ట్యాపింగ్ నంబర్‌ను ఆయనే స్వయంగా ఆలపించడం విశేషం. దర్శకుడు అరుణ్‌రాజా కామరాజ్ దీనికి సాహిత్యం అందించారు. అయితే, ఈ పాటలో సంగీతం, సాహిత్యం కంటే ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ సమకూర్చిన స్టెప్పులు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా నటి పూర్ణ (షామ్నా కాసిం) తన అద్భుతమైన డ్యాన్స్‌తో, హావభావాలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. ఆమె డ్యాన్స్ పాటకు ప్రత్యేక కళను తెచ్చిపెట్టింది.ఈ చిత్రంలో భాగం కావడంపై నటి పూర్ణ ఇటీవల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ""జైలర్ 2' లాంటి భారీ చిత్రంలో నటించే అవకాశం రావడం నా అదృష్టం. ఇది ఒక కల నిజమైనట్లుంది" అంటూ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నారు. ఈ అవకాశం ఇచ్చినందుకు రజినీకాంత్, దర్శకుడు నెల్సన్, అనిరుధ్, జానీ మాస్టర్‌తో పాటు చిత్ర బృందానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.కాగా, ఈ చిత్రాన్ని ఈ ఏడాది అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. గతంలో విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ టీజర్‌లో నటుడు వినాయకన్ చెప్పిన డైలాగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. "నన్ను చంపి నువ్వు ప్రశాంతంగా ఉండలేవు. నా వెనుక పెద్ద ప్రపంచం ఉంది జైలర్!" అంటూ ఆయన చెప్పే డైలాగ్, ఆ తర్వాత రజినీకాంత్ స్టైలిష్ ఎంట్రీ సినిమాపై భారీ అంచనాలను నెలకొల్పాయి. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే 'జైలర్ 2' షూటింగ్ పూర్తయినట్లు చిత్ర యూనిట్ ప్రకటించగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.




# 'స్పిరిట్' వివాదం.. ఒక్క 'లైక్'తో వంగా బ్రదర్స్‌కు దీపిక పదుకొణె స్ట్రాంగ్ రిప్లై

ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న పాన్-ఇండియా చిత్రం 'స్పిరిట్' చుట్టూ అలుముకున్న వివాదం కొత్త మలుపు తీసుకుంది. ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంపై నిర్మాత, సందీప్ రెడ్డి సోదరుడు ప్రణయ్ రెడ్డి వంగా చేసిన ఆరోపణలకు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకొణె పరోక్షంగా, కానీ చాలా బలంగా స్పందించారు. వంగా సోదరులను విమర్శిస్తూ రాసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌ను 'లైక్' చేయడం ద్వారా ఆమె తన వైఖరిని స్పష్టం చేశారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ.. దీపిక ఈ సినిమా లాభాల్లో 10 శాతం వాటా అడిగారని, డేట్స్ సర్దుబాటు చేయలేకపోయారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా చర్చలు విఫలమయ్యాక సినిమా కథ, పాత్రకు సంబంధించిన అంతర్గత విషయాలను ఆమె లీక్ చేశారని కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆర్థికంగా తమకు వర్కవుట్ కాకపోవడం వల్లే ఆమెను ప్రాజెక్ట్ నుంచి తప్పించాల్సి వచ్చిందని వివరించారు.ఈ ఆరోపణలపై దీపిక నేరుగా ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ, ఓ జర్నలిస్ట్ పెట్టిన పోస్ట్‌కు ఆమె మద్దతు తెలిపారు. "దీపిక 10% లాభం అడిగితే, మొత్తం వంగా ఆస్తిని అడిగినట్టు ఎందుకు ఫీల్ అవుతున్నారు? ఇది స్పష్టంగా మగ అహంకార సంక్షోభం. ఒక మహిళ 'నో' చెప్పడాన్ని వీరు జీర్ణించుకోలేకపోతున్నారు" అని ఆ పోస్ట్‌లో జర్నలిస్ట్ పేర్కొన్నారు.ఏళ్ల తరబడి మగ స్టార్లు లాభాల్లో వాటాలు, అనుకూలమైన పని గంటలు వంటివి డిమాండ్ చేస్తున్నారని, అలా చేస్తే వారిని 'క్రమశిక్షణ' గలవారని అంటారని, అదే ఒక మహిళా స్టార్ అడిగితే 'ఇబ్బంది పెట్టే వ్యక్తి'గా ముద్ర వేస్తారని ఆ పోస్ట్ విమర్శించారు. ఒప్పందం రద్దయి నెలలు గడుస్తున్నా వంగా సోదరులు ఇంకా ఆమె గురించే మాట్లాడటం వృత్తి నైపుణ్యం కాదని, ఇది పూర్తిగా లింగ వివక్ష, మగ అహంకారమేనని ఘాటుగా వ్యాఖ్యానించారు. "ఆమె నో చెప్పింది. దాన్ని అంగీకరించి ముందుకు సాగండి" అంటూ పోస్ట్‌లో జర్నలిస్ట్ రాసుకొచ్చారు. మొత్తానికి దీపిక నేరుగా స్పందించకపోయినా తన మద్దతు ద్వారా ఈ వివాదాన్ని మరో స్థాయికి తీసుకెళ్లారు. కేవలం రెమ్యూనరేషన్, డేట్స్ సమస్యగా మొదలైన ఈ వ్యవహారం ఇప్పుడు ఇండస్ట్రీలో లింగ సమానత్వం, మగ అహంకారంపై తీవ్ర చర్చకు




# ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్‌స్టార్' ట్యాగ్‌పై ప్రభాస్ రియాక్షన్

భారతీయ సినీ పరిశ్రమలో -బాహుబలి- చిత్రంతో పాన్-ఇండియా సంస్కృతికి శ్రీకారం చుట్టిన ప్రభాస్ తన ఇమేజ్‌కు ఏమాత్రం గర్వం ఆపాదించుకోని అరుదైన వ్యక్తిత్వంతో కనిపిస్తారు. సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం -స్పిరిట్-లో ప్రభాస్ పేరు ముందు -ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్‌స్టార్- అని వేయబోతున్నారనే వార్త అప్పట్లో సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ భారీ ట్యాగ్‌ను ప్రభాస్ ఎలా స్వీకరించారనే దానిపై నిర్మాత ప్రణయ్ రెడ్డి వంగా స్పందిస్తూ.. ప్రభాస్ గారి స్వభావానికి అద్దం పట్టే పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు.సాధారణంగా నటులు తమ బిరుదులు, ప్రచార ట్యాగ్‌ల విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉంటారు. అయితే ప్రభాస్ విషయంలో ఈ ప్రకటన ఎలా జరిగింది అన్న ప్రశ్నపై నిర్మాత వివరణ ఇస్తూ... టైటిల్ ఆవిష్కరణకు ముందే ఈ అంశాన్ని ఆయనతో ప్రస్తావించినట్లు తెలిపారు. దీనికి ప్రభాస్ ఎంతో క్యాజువల్‌గా తన సహజ సిద్ధమైన శైలిలో -మీ ఇష్టం డార్లింగ్- అంటూ ఎటువంటి అభ్యంతరం చెప్పకుండా అంగీకారం తెలిపారట. ఈ ఒక్క చిన్న సమాధానం ప్రభాస్ నిరాడంబరతను, మేకర్స్‌పై ఆయనకు ఉన్న నమ్మకాన్ని స్పష్టం చేస్తోంది.ప్రస్తుతం వరుస భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్న ప్రభాస్ షూటింగ్ షెడ్యూళ్ల సర్దుబాటులో ఎంతో ఫ్లెక్సిబుల్‌గా వ్యవహరిస్తున్నారని నిర్మాత ప్రణయ్ వంగా పేర్కొన్నారు. ప్రస్తుతం హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందుతున్న -ఫౌజీ- చిత్రం పూర్తయిన వెంటనే.. ఆయన పూర్తి స్థాయిలో -స్పిరిట్- సెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారు. రెండు భిన్నమైన మేకింగ్ శైలులు కలిగిన సినిమాల మధ్య ఎంతో నైపుణ్యంతో సమన్వయం పాటిస్తూ.. ప్రభాస్ డేట్లను కేటాయిస్తున్నారని ప్రణయ్ రెడ్డి వంగా కొనియాడారు.



# సెప్టెంబరు 1 నుంచి తమిళ సినిమాలు నో రిలీజ్..

తమిళ చిత్ర పరిశ్రమలో మరోసారి సంక్షోభం నెలకొంది. ఓటీటీ స్ట్రీమింగ్ నిబంధనలపై థియేటర్ యాజమాన్యాలతో తలెత్తిన విభేదాల నేపథ్యంలో, 2026 సెప్టెంబర్ 1 నుంచి కొత్త సినిమాల విడుదలను నిలిపివేయాలని తమిళ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ (టీఎఫ్‌పీసీ) కీలక నిర్ణయం తీసుకుంది.ఈ వివాదానికి ప్రధాన కారణం.. థియేటర్లలో విడుదలైన సినిమాలను ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలో స్ట్రీమింగ్ చేసే కాలపరిమితి. సినిమా విడుదలైన ఎనిమిది వారాల తర్వాతే ఓటీటీలోకి రావాలని థియేటర్ల యజమానులు డిమాండ్ చేస్తున్నారు. సినిమాలు త్వరగా ఓటీటీలో అందుబాటులోకి రావడం వల్ల ప్రేక్షకులు థియేటర్లకు రావడం తగ్గుతోందని, తద్వారా తమ వ్యాపారం తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే, నిర్మాతలు మాత్రం తమ వాణిజ్యపరమైన వెసులుబాటును కోరుకుంటున్నారు. ఈ వివాదం పరిష్కారమయ్యే వరకు కొత్త సినిమాలను విడుదల చేయకూడదని నిర్మాతల మండలి స్పష్టం చేసింది. అయితే, ఇది పూర్తిస్థాయి బంద్ కాదని, సినిమా షూటింగ్‌లు, పోస్ట్ ప్రొడక్షన్ పనులు యథావిధిగా కొనసాగుతాయని వెల్లడించింది. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, తమిళనాడు థియేటర్ యజమానుల సంఘం ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ పరిణామం సెప్టెంబర్ నెలతో పాటు ఆ తర్వాత విడుదల కావాల్సిన పలు చిత్రాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.



Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com